RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 283, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 17 - జనవరి - 2026 , వెల రూ.5/-

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా

## పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తాం

- "నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను
- ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ
- జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారు
- ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాలి



నిర్మల్: పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మిగతా.. 2లో

### పాలించడానికి మీరు అర్హులేనా?

## చంద్రబాబుపై జగన్ ఫైర్

సాల్మన్ హత్యపై ఏం సమాధానం చెపుతారంటూ చంద్రబాబుకు జగన్ ప్రశ్న



అధికార పార్టీ నేతలు, పోలీసులు కలిసి కుట్ర చేస్తున్నారని మండిపాటు

మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిక

అమరావతి: గురజాల నియోజకవర్గానికి చెందిన వైసీపీ కార్యకర్త సాల్మన్ హత్యపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ కక్షలతో ఇలాంటి అరాచకాలు జరుగుతున్నాయంటూ చంద్రబాబును ఉద్దేశించి ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నలు సంధించారు. "చంద్రబాబు... మీరు పాలించడానికి అర్హులేనా? రాజకీయ కక్షలతో ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటారు? మిగతా.. 2లో



## పశువులు మనకు అసలైన సంపద: సీఎం చంద్రబాబు

. రైతులు, పశువులకు విడదీయరాని అనుబంధం ఉంది

అమరావతి: ఏపీ ప్రజలందరికీ సీఎం చంద్రబాబు కనుమ శుభాకాంక్షలు తెలిపారు. పశువులు మనకు అసలైన సంపద అని ఆయన పేర్కొన్నారు. పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ బోధిస్తోందన్నారు. రైతులు, పశువులకు విడదీయరాని అనుబంధం ఉందని చెప్పారు. పశు పక్ష్యాదులను చక్కగా చూసుకుంటే ప్రకృతి కూడా కరుణిస్తుందన్నారు.

# ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు...

- ★ నేడు శంకుస్థాపన చేయనున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్
- ★ కాకినాడలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్లాంట్
- ★ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ★ రూ.13 వేల కోట్ల పెట్టుబడితో ఏఎమ్ గ్రీన్ సంస్థ ఏర్పాటు
- ★ ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు
- ★ హరిత ఇంధన రంగంలో దేశంలోనే కీలక ముందడుగు






అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హరిత ఇంధన (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఒక చరిత్రాత్మక అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే భారీ పరిశ్రమకు కాకినాడ వేదిక కాబోతోంది. రేపు (జనవరి 17) ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి మిగతా.. 2లో

### పవార్, థాకరే కుటుంబాలు కలిసినా...

## మహారాష్ట్రలో సత్తా చాటుతున్న బీజేపీ

- పుణే, పింప్రీ-చించ్‌వడ్ కార్పొరేషన్లలో కలిసి పోటీ చేసిన పవార్ కుటుంబం
- రెండు చోట్లా సత్తా చాటుతున్న బీజేపీ
- బీఎంసీ ఎన్నికల్లోనూ సుమారు 90 స్థానాల్లో ముందంజలో బీజేపీ




మహారాష్ట్ర: మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పవార్, థాకరే కుటుంబాలకు ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయి. రాష్ట్రంలో బీజేపీ, శివసేన (ఏక్‌నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ ఎన్నికల కొన్ని ప్రాంతాల్లో పవార్ కుటుంబాలు, రెండు దశాబ్దాల మిగతా.. 2లో

## జనవరి 20న బీజేపీ నూతన అధ్యక్షుడి ప్రకటన..



### రేసులో ముందున్న నబీన్

ఈ నెల 19న నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉంటుందని వెల్లడి

అదే రోజు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ

మరుసటి రోజు కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటిస్తామని వెల్లడి



### ఇరాన్ చెరలో 16 మంది భారత నావికులు.. కేంద్ర ప్రభుత్వానికి కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

- నౌకలో స్మగ్లింగ్ జరుగుతోందనే అనుమానంతో నౌకను అదుపులోకి తీసుకున్న ఇరాన్
- మొత్తం 18 మంది నావికులను అదుపులోకి తీసుకున్న ఇరాన్ నావికాదళం




### సికింద్రాబాద్ ప్రాంతాలను మల్కాజిగిరిలో కలిపేశారు: తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్

- సికింద్రాబాద్ అస్తిత్వం ప్రమాదంలో ఉందన్న తలసాని
- రేవంత్ పాలన తుగ్లక్ పాలనలా ఉందని విమర్శ
- సికింద్రాబాద్ పేరు మార్చేందుకు కూడా కుట్ర జరుగుతోందని మండిపాటు

### ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రభాకర్‌రావును ఇప్పటికే రెండు వారాల కస్టడీకి ఇచ్చామన్న ధర్మాసనం



ఇంకెంత కాలం విచారిస్తారని ప్రశ్న

దర్యాప్తుకు ప్రభాకర్ రావు సహకరిస్తారని వ్యాఖ్య

### ఈ విధానాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించడం

## యావత్ తెలంగాణకు గర్వకారణం

- టీఎస్ ఐపాస్ విధానాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించిందన్న కేటీఆర్
- ఈ విధానం ద్వారా రూ. 2.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి
- పదేళ్లలో 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని స్పష్టీకరణ
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామనే భ్రమల్లో బతకొద్దని ప్రత్యర్థులకు హితవు
- రైతుబంధు, మిషన్ భగీరథలాగే టీఎస్ ఐపాస్‌కు జాతీయ గుర్తింపు లభించిందని వ్యాఖ్య



హైదరాబాద్: తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన టీఎస్ ఐపాస్ విధానం దేశంలోనే అత్యుత్తమమైనదని సాక్షాత్తు నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో ప్రశంసించడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి, కేసీఆర్ దార్శనికతకు ఈ గుర్తింపే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే మిగతా.. 2లో

### ఐక్యరాజ్య సమితిలో మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన పాకిస్థాన్.. తీవ్రంగా స్పందించిన భారత్



పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలను దుర్వినియోగం చేస్తోందన్న భారత్

జమ్ము కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ సూచనలు అవసరం లేదన్న భారత్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్ రెండో దశ పనుల పురోగతిపై లేఖ రాసిన కేంద్ర మంత్రి



- మెట్రో రెండో దశ గురించి కేంద్ర మంత్రితో చర్చించానన్న కిషన్ రెడ్డి
- మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న కేంద్ర మంత్రి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై ఆయన ఈ లేఖ రాశారు. మెట్రోను ఎల్ అండ్ టీ నుండి స్వాధీనం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరే ప్రకటించారని రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. మెట్రో రెండో దశ నిర్మాణం గురించి తాను మిగతా.. 2లో

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న వన్నెల్ - కె గ్రామానికి చెందిన రాజారం స్పందన ఈనెల 18,19,20 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేటలో జరగనున్న 35 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరపున ప్రాతినిత్యం వహించనుంది.జనవరి 6 వ తేదీన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి సన్నాహక శిబిరంలో పాల్గొనడం జరిగింది.ఇట్టి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కానూరి గంగాసాగర్,ప్రధానోపాధ్యాయులు చెలిమెల గంగా భూషణ్,డైరెక్టర్ కానూరి శోభ,వ్యాయామ ఉపాధ్యాయులు ముత్యం,సుమలత,లిఖిత పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఐద్వా ముగ్గుతో జాతీయ మహాసభల ప్రచారం




వైరా, నేటి శుభోదయ ::: జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత ఐద్వా సింబల్ తో ముగ్గులు వేసి ప్రచారం చేశారు. ఆకర్షణీయంగా పలు రకాల రంగులతో వేసిన ఐద్వా సింబల్ ముగ్గు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జనవరి 25న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే బహిరంగ సభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీనివాస పాల డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు స్వీట్లు పంచిన శ్రీనివాసరావు

### శ్రీనివాస పాల డైరీలో మంచి ధరతో పాల సేకరణ



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట కేంద్రంగా శ్రీనివాస పాల డైరీ విశ్వాసనీయంగా ప్రజా మన్ననలు పొందుతూ గత ఏడు సంవత్సరాలుగా రెండు పాల డైరీలు నడుపుతూ నాణ్యతా విలువలతో అన్ని రకాల పాల ఉత్పత్తులు ప్రజలకు అందిస్తూ ప్రజాధారణ పొందిన డైరీ యాజమాన్యం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో



సంక్రాతి పండుగ సందర్భంగా 350 మంది పైబడిన పాడిరైతులతో చక్కని స్నేహ సస్తంబంధాలు కలిగి రైతులకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సూరేపల్లి, గొల్లగూడెం,తుమ్మగూడెం, జనార్ధనవరం, ఆరుగొలనుపేట, నరసాపురం మొదలైన గ్రామాలలో రైతులతో మమేకమై ఆరుకు పైగా గ్రామాలలో 12 కలెక్షన్ సెంటర్లు నిర్వహిస్తూ 12 మంది ఏజెంట్లుతో రెండు మినీ డైరీ ఫామ్ లతో పాల సేకరణ చేస్తు పండుగ పర్వదినం అందరికి సంతోషాన్ని ఇచ్చేదిగా ఇండాలని ప్రతి సంక్రాంతికి స్వీట్లు పంచటం పరిపాటిగా నిర్వహిస్తు ప్రతి పాడిరైతుకు స్వీట్ బాక్సు,గిఫ్ట్ పంచిపెట్టటం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇలా మాకు స్వీట్లు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న శ్రీనివాస డైరీ యజమాని శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



పులిచెర్ల, జనవరి 17,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కనుమ సంక్రాంతి సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి. మహా మంగళహారతి గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఉభయ దారులుగా కమ్మపల్లికి చెందిన రాజు వేణి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు

## అయ్యావాండ్లపల్లెలో. ఆకట్టుకున్న పోకల తాతయ్య ప్రసంగం




పులిచెర్ల, జనవరి 17,(నేటి శుభోదయ) : చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ... పెద్దల పట్ల తనకున్న ఆప్యాయతను ప్రదర్శిస్తూ.. యువతకు స్ఫూర్తిదాయకమైన సందేశం ఇస్తూ సాగిన పోకల తాతయ్య ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది.... పోకల తాతయ్య పుట్టింది దిగువపోకలవారిపల్లి పంచాయతీ ఎగువపోకల వారి పల్లి అమ్మమ్మ వాళ్ళ ఊరు అయ్యావాండ్లపల్లి. ఈ నేపథ్యంలో అయ్యావాండ్లపల్లెలో. గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు సందర్భంగా గ్రామస్తులు పులిచెర్ల మండలం ఎంఈఓ పోకల తాతయ్యను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. సభా వేదికలో ప్రసంగించాలని కోరడంతో పోకల తాతయ్య పాత మధుర స్మృతులు ఇక్కడ చేద బావి ఉంది, శనిక్కాయలు ఇచ్చేవారు, మా పెద్దమ్మ ఉండేది.. నేనంటే ఎంతో ఇష్టం అంటూ... గుర్తు చేసుకోవడం జరిగింది. అలాగే అలనాటి పెద్దలు చూపించిన ఆప్యాయత సలహాలను చక్కగా వివరించారు.. యువత ఉద్యోగాలలో రాణించడం ఎంతో అభినందనీయమని అలాగే సంప్రదాయ వ్యవసాయం, పల్లెటూరు అభివృద్ధికి చేయవలసిన కృషి తదితరు విషయాలను ఎంతో స్ఫూర్తిదాయకంగా యువతకు అర్థం అయ్యేలా వివరించారు. పోకల తాతయ్య ప్రసంగం ఎంతో ఆహ్లాదకరంగా, ఆనందంగా సాగుతూ... కొన్ని విషయాలు చెప్పేటప్పుడు నవ్వులు కురిపించింది. పెద్దల పట్ల తనకున్న అభిమానాన్ని మాటల్లో కాకుండా చేతుల్లో చూపి పెద్దలందరిని ఘనంగా సన్మానించారు.

## జాతీయ భద్రతా దళాల్లో చేరిన తొమ్మిదిరేకుల యువతీరం

### నిరుపేద ఇంటి నుంచి జాతీయ సేవకు – సిఆర్‌పిఎఫ్‌లో మణికంఠ గౌడ్



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ యువకుడు రావిచేడు మణికంఠ గౌడ్ సిఆర్పీఎస్ లో ఉద్యోగం సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. రావిచేడు రాములమ్మ--సత్తయ్య గౌడ్ దంపతుల కుమారుడైన మణికంఠ గౌడ్ కఠిన శ్రమ, పట్టుదలతో జాతీయ భద్రతా దళాల్లో స్థానం సంపాదించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ పంది రామ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బాలరాజు గౌడ్, ప్రస్తుత వార్డు సభ్యులు లాలమోని మల్లేష్, కల్వకోలు తిరుపతి తదితరులు మణికంఠ గౌడ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికంఠ గౌడ్ విజయం గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోష్క నరసింహులు, శ్రీనివాస్ గౌడ్, చాపల చంద్రయ్య, నానమోని లక్ష్మయ్య, లాలమోని ఆంజనేయులు, గోష్క అంజనేయులు, పురుషోత్తం గౌడ్, నాగిల బాలయ్య, కుమ్మరి యాదగిరి, తాండూరి మల్లేష్, భూషా మోనికృష్ణయ్య, లాలమోని శ్రీరాములు, చాపల జంగయ్య, టి. శివకుమార్ చారి, లాలమోని యాదగిరి, పోగుల కుర్మయ్య, కుమార్, శ్రీశైలం, శేఖర్, బాలకృష్ణ, గోష్కే చంద్రయ్య, బాలస్వామి గౌడ్, సాకలి నరసింహులు, నాగిల రాములు, కార్తీక్ తదితర గ్రామస్తులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## అదిరిపోయే రికార్డ్ - విజయవాడ నేషనల్ హైవేపై 5 రోజుల్లో 3లక్షలకు పైగా వాహనాలు

అమరావతి, హైదరాబాద్, నేటి శుభోదయ ::: సంక్రాంతి పండుగ ముఖ్యంగా తెలుగువారు ఘనంగా జరుపుకునే పండుగ. అటువంటి సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నగరం అంతా ఖాళీ అయ్యింది. హైదరాబాద్ నుండి ఏపీకి లక్షల మంది తరలివెళ్ళారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ - 65 ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడింది. నేషనల్ హైవే పై ట్రాఫిక్ సమస్య కూడా చోటు చేసుకుంది. నేషనల్ హైవేపై పండుగ రద్దీ,గత ఐదు రోజులుగా ఈ మార్గంలో అసాధారణ రద్దీ కొనసాగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద చేసిన గణాంకాల ప్రకారం ఐదు రోజుల వ్యవధిలోనే రెండువైపులా కలిపి మొత్తం 3.04 లక్షల వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగించాయి.

ఈ వాహనాల్లో దాదాపు 2.04 లక్షలు హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లిన వాహనాలే కావటం గమనార్హం. పంతంగి టోల్ ప్లాజా లెక్కల ప్రకారం రద్దీ ఇలా అత్యధికంగా, శనివారం ఒక్కరోజే 71,284 వాహనాలు పంతంగి టోల్‌ప్లాజాను దాటాయని లెక్కలు చెప్తున్నాయి. ఇక శుక్రవారం 53 వేల వాహనాలు,ఆదివారం 62 వేల వాహనాలు, సోమవారం 56 వేల వాహనాలు, మంగళవారం 62 వేల వాహనాలు పంతంగి టోల్ ప్లాజా మీదుగా రాకపోకలు సాగించాయి. ఇక బుధవారం నాడు భోగి కావటంతో రద్దీ సాధారణ స్థితికి చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే, ఈసారి ప్రయాణికుల రాకపోకలు విపరీతంగా పెరిగాయి. ఈ ఏడాది మూడు లక్షలు దాటిన వాహన రాకపోకలు గతేడాది మూడు రోజుల ముందు 2.07 లక్షల వాహనాలు ప్రయాణించగా, ఈసారి ఆ సంఖ్య 3 లక్షలు దాటడం విశేషంగా చెప్పొచ్చు. అయితే రద్దీని దృష్టిలో పెట్టుకుని టోల్ ప్లాజాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయటం, ఫాస్టాగ్ స్కానింగ్ వేగవంతం చేయటం వంటి చర్యలతో రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ పెద్దగా ట్రాఫిక్ జామ్ లు కాకుండా ప్రయాణాలు చేసేలా చూశారు. విజయవాడ హైవేపై అభివృద్ధి పనులు, ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణాలు ఇక విజయవాడ హైవేపైన అభివృద్ధి పనులు జరుగుతున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలలో కూడా ప్రజలు ప్రయాణాలు చేయటం కాస్త ట్రాఫిక్ రద్దీని తగ్గించింది. గుంటూరు,మాచర్ల,అద్దంకి, ఒంగోలు,ప్రకాశం,నెల్లూరు జిల్లాలకు వెళ్లేవారుసాగర్ హైవే మీదుగా వెళ్ళారు. ఖమ్మం,విజయవాడ వైపు వెళ్లేవారు భువనగిరి చిట్యాల మార్గం నుండి ప్రయాణించారు.

## రైతులు, కూలీలు బాగుంటేనే దేశం బాగుంటుంది

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం
### ఐద్వా బహిరంగ సభకు వందల సంఖ్యలో మహిళలు రావాలి
### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత
### విప్పలమడకలో ఘనంగా ముగ్గుల పోటీలు



వైరా, నేటి శుభోదయ ::: రైతులు, కూలీలు బాగుంటేనే దేశం బాగుంటుందని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా మండలం విప్పలమడక గ్రామంలో గరిడేపల్లి వెంకటేశ్వరరావు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మహిళలు, యువతులు ఎంతో అందంగా, రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలు పండుగ సందడిని మరింత పెంచింది, గ్రామమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయింది. మొదటి బహుమతి పది వెల రూపాయలు విలువ చేసే వెండి పట్టీలను కడేం ఝాన్సీ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రైతులు ఒక వైపు యూరియా కష్టాలు, మరోవైపు మిర్చి వైరస్ తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం విధానాలు వలన వ్యవసాయ రంగంలో సంక్షోభం పెరిగిందని, రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వర్య చేసి వల్ల కూలీలకు ఉపాధిని దూరం చేస్తుందని విమర్శించారు. అనంతరం ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ ఐద్వా 14వ జాతీయ మహాసభలు సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు వందల సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం), టిఆర్ఎస్, జనసేన నాయకులు గరిడేపల్లి సుబ్బారావు, ముత్తమాల విజయరాజు, పారుపల్లి నాగేశ్వరరావు, ముత్తమాల వెంకటరత్నం, కడెం సంపత్, సత్తెనపల్లి మాధవి, ముత్తమాల దేవానందం, తెల్లూరి వెంకటి, మేడా రాంబాబు, మెదరమెట్ల రాము, అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, దేవబత్తిని కృష్ణారావు, వెదుళ్ళ పుల్లయ్య, ఇరిసినేని శ్రీనివాసరావు, దేవబత్తిని నరేష్, వీరపనేని చందు, గరిడేపల్లి పుల్లారావు, గరిడేపల్లి పెద్ద పుల్లయ్య, మన్యం రమేష్, పారుపల్లి శ్రీకాంత్, మేడ శ్రీనివాసరావు, గరిడేపల్లి అనిల్ కుమార్, రుద్రాక్షల నరసింహ చారి గరిడేపల్లి సేవా సమితి అధ్యక్షులు వెదుళ్ళ నాగేశ్వరరావు, సిపిఎం సోషల్ మీడియా వైరా డివిజన్ కన్వీనర్ గుడిమెట్ల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## మిట్టగూడెం గ్రామ అంబేత్కర్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్):: విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామ పంచాయితీ మిట్టగూడెం గ్రామంలో సంక్రాతి సందర్భంగా జై భీమ్ యూత్ సహకారంతో మేడా మల్లయ్య,మిర్యాల రమేష్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలకు గ్రామంలోని యువత తమ సొంత సంపాదన నుండి బహుమతులు అందించటం జరిగింది మొదటి బహుమతిగా 5000 వేల రూపాయల నగదు బహుమతిని వేల్పుల వేణు(మెట్రో ఎంప్లాయిస్) ఇవ్వగా మొదటి బహుమతి గెలుపొందిన వారు మేడా ధనలక్ష్మి(అసిస్టెంట్ ప్రొఫేసర్)కి తన చేతులమీదుగా అందించటం జరిగింది,రెండవ బహుమతి 4000/-రూపాయలు నగదును సాలినాగరాజు (సాఫ్టవేర్) ప్రకటించి వారి చేతులమీదుగా దాసరి దుర్గ కి బహుకరించారు,మూడవ బహుమతి




3000/-రూపాయల నగదును మేడా తిరుపతిరావు(తాతకుంట్ల ఎంపీటీసీ)కొక్కెరగడ్డ జగన్నాధరావు(ఎలక్ట్రీషియన్)లు ప్రకటించగా గ్రామ ఉప సర్పంచ్ మేడా మల్లయ్య చేతులమీదుగా పల్లం అలివేణి కి అందించారు,నాలుగవ బహుమతి 2000/-రూపాయలను మిర్యాల పుల్లారావు(సాఫ్టవేర్)వారు పిల్లి సింధుకి అందించారు,ఐదవ బహుమతి మేడా రాజశేఖర్ (విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ వైస్ ప్రసిడెంట్) వారి చేతులమీదుగా ముంగా విజయదుర్గ కి ఇవ్వటం జరిగింది ఇవి కాకుండా బెస్ట్ పెర్ఫార్మర్ బహుమతి దాత సాలి నానీ(సాఫ్టవేర్) వీరు వేల్పుల శ్రీవిద్య కి బహుమతి అందించారు,అంతే కాకుండా ప్రోత్సహక బహుమతులను మేడా మల్లయ్య (తాతకుంట్ల గ్రామ పంచాయితీ వైస్ ప్రసిడెంట్)ప్రకటించిన మొత్తాన్ని మేడా మౌనిక,పతకమూడి చిన్నబుజ్జి,కొక్కెరగడ్డ పండు,మేడా శ్రీలక్ష్మి లకు బహుకరించటం జరిగింది ముగ్గుల పోటీలో స్పెషల్ బహుమతిని కొక్కెరగడ్డ బాబురావు(సాఫ్టవేర్)ప్రకటించగా విజేతకు అందించంటం జరిగింది ఇలా ప్రతి విషయంలోనూ ఐక్యత చాటుతూ జైభీమ్ యూత్ ఐక్యంగా ప్రతి సంవత్సరం అందరూ ఒకే మాటగా బాటగా గ్రామంలో జరుపుకునే కలిసి మెలిసి పండుగలు నిర్వహించటం అనాదిగా కొనసాగిస్తూ ప్రతి పండుగ ఒక వేడుకగా నిర్వహించటం చూస్తున్న చుట్టుప్రక్కల గ్రామాలలోని పలువురు ప్రశంసిస్తున్నారు ఒకరిని ఒకరు గౌరవించుకుంటు చిన్న పెద్ద అనే బేధాభిప్రాయాలు లేకుండా ఎంతో సరదాగా ఆప్యాయతలు పంచుకుంటూ ప్రతి వేడుక సందడి వాతావర్ణం తీసుకొచ్చేలా గ్రామంలోని యువత ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహించటం మిట్టగూడెం గ్రామ జైభీమ్ యూత్ కి పెట్టింది పేరుగా చెప్పవచ్చు మిట్టగూడెం అంటేనే ఐక్యతకి విలువలకు పెట్టింది పెరిగా చిరునామా అని చెప్పక తప్పదు ఒకరిని చూసి ఒకరు ప్రేరేపణ చెందుతూ అన్ని రంగాలలో తమదైన శైలిలో రాణిస్తూ గ్రామానికి వన్నె తెస్తున్న యువతను చుస్తే గర్వంగా ఉందని మిట్టగూడెం గ్రామస్తులు తమ అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు మునుముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న యువతకు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చల్లని దీవెనలు అందించేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు : ట్రాఫిక్ ఏసీపీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు/ మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హోల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఆంక్షలు నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు

ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు

రాజమండ్రి- దేవరపల్లి - జంగారెడ్డిగూడెం- అశ్వరావుపేట- సత్తుపల్లి- భద్రాచలం- కొత్తగూడెం -మణుగూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) కల్లూరు మరియు వైరా సోమవరం గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కోదుమూరు వద్ద హైవే దిగి అల్లిపురం మీదుగా బోనకల్ రోడ్డు చేరుకొని ధంసలపురం బ్రిడ్జి దగ్గర నుండి మరల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుంది.

### హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు

హైదరాబాద్ నుండి భద్రాచలం- కొత్తగూడెం సత్తుపల్లి - అశ్వరావుపేట- -రాజమండ్రి వెళ్ళు వాహనాలు పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగి (కార్లు,చిన్న వాహనాలు మాత్రమే) ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, అల్లిపురం మీదుగా కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు చేరుకొని భద్రాచలం - రాజమండ్రి వైపు వెళ్ళవలసి ఉంటుంది.

### సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలు

సత్తుపల్లి -అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్లి వాహనాలు ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ మీదుగా లింగాల చేరుకొని డోర్నకల్- మహబూబాద్ మీదుగా వరంగల్ వెళ్ళవలసి ఉంటుంది. ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు ఇల్లందు నుండి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ నుండి ఎస్సార్ గార్డెన్ వచ్చి గోపాలపురం- గొల్లగూడెం మీదుగా లకారం చేరుకొని ఖమ్మం పట్టణంలోకి వెళ్లవలసి ఉంటుంది.

### వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు

వరంగల్ నుండి సత్తుపల్లి - రాజమండ్రి- కొత్తగూడెం మరియు ఖమ్మం పట్టణం లోకి వచ్చే (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ మీదుగా నాయుడుపేట చేరుకొని అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా చర్చి కాంపౌండ్ ముస్తఫానగర్- అల్లిపురం కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు కు వెళ్లవలసి ఉంటుంది.

## చిగుళ్లపల్లి గ్రౌండ్ లో కైట్ ఫెస్టివల్

నేటి శుభోదయ వికారాబాద్ 16 జనవరి : మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహణ వికారాబాద్ జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిగుళ్లపల్లి రమేష్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న కైట్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగాకొనసాగింది. ఈ పండుగ వాతావరణం పట్టణమంతా ఉత్సాహంతో నిండిపోయేలా చేసింది. వికారాబాద్ పట్టణానికి






చెందిన యువత, యువతీ యువకులు మాత్రమే కాకుండా పెద్ద సంఖ్యలో పట్టణవాసులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై సందడి చేస్తున్నారు. రంగురంగుల గాలిపటాలు ఆకాశంలో ఎగురుతూ పండుగ కళను మరింత పెంచుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ వేడుకలో భాగస్వాములవుతూ ఆనందంగా గడిపినారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు పండుగ శోభ స్పష్టంగా కనిపిస్తూ, సంక్రాంతి సంబరాలు ప్రజల ముఖాల్లో చిరునవ్వులు తెప్పిస్తున్నాయి. ఇక ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు డీజే పాటలకు ఆడుతూ పాడుతూ డ్యాన్సులు చేస్తూ అందరితో కలిసి సరదాగా గడిపారు. రాజకీయ భేదాలు పక్కన పెట్టి, పండుగ ఆనందాన్ని ప్రజలతో పంచుకోవడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. మొత్తంగా చిగుళ్లపల్లి రమేష్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ కైట్ ఫెస్టివల్ సంక్రాంతి పండుగకు నిజమైన అర్థాన్ని చేకూరుస్తూ, వికారాబాద్ పట్టణంలో ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించింది.

# పల్లె దవాఖానాలో ఆదరించండి

# ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం

**జూపెడ గ్రామంలో ఎన్ సి డి వైద్య శిబిరం**

**జూపెడ ఏం ల్ హెచ్ పి జ్యోత్స్న**

**నూతన సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం.**



తిరుమలాయపాలెం జనవరి 16 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంలో ప్రజా ఆరోగ్యాన్ని ప్రజలకు ఆరోగ్య సేవలో అందించలేని సంకల్పంతో బీపీ షుగర్ పేషెంట్లకు



వైద్య సేవలు అందించారు. ఎన్ సి డి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి ఎమ్ ల్ హెచ్ పి జ్యోత్స్న ఆధ్వర్యంలో జరగగా,గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో న్యాయమైన వైద్య సేవలు అందుబాటులోకి ఉండాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో అనుభవించిన వైద్యంలో పాల్గొన్న రక్తసం పరీక్షలు బీపీ షుగర్ వంటి ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో నూతన సర్పంచి వనవాసం నరేందర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. క్రమ ప్రజల ఆరోగ్యమే ప్రధమ మా లక్ష్యం అని పేర్కొంటూ పల్లె దవఖానాలు మరింతగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్య సేవలను సమర్ధవంతంగా ప్రజలదాకా తీసుకెళ్లడమే తన బాధ్యతని భావిస్తున్నారని సర్పంచ్ తెలిపారు. ఎం ఎల్ హెచ్ పి జోష్నా" పల్లె దవఖానాలు గ్రామీణ ప్రజలకు వరం చిన్నచిన్న వ్యాధులకు పట్టణాలకు పరుగులు తీయకుండా గ్రామంలోనే చికిత్స పొందే అవకాశం ఉంది ప్రతి ఒక్కరు వీటిని ఆదరించే ఆరోగ్యకరమైన జీవనాన్ని బాటలు వేయాలని" అన్నారు. ఈ వైద్య శిబిరం జూపెడ గ్రామంలో ఆరోగ్య చైతన్యాన్ని మరింత పెంచిందని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ మరింత బలపడుతుందని గ్రామ ప్రజల అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ వనవాసం, ఎం ఎల్ హెచ్ పి జ్యోత్స్న, ఏఎన్ఎం రాణి,ఎల్లమ్మ, ఉమా ఆశా వర్కర్, గ్రామస్తులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని విజయవంతం చేసినారు.

## 18న ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి, జిల్లా అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జనవరి 18న ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార





పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం మద్దులపల్లి నర్సింగ్ కళాశాల వద్ద జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత జిల్లా



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జనవరి 18న ఉదయం 10.30 నుంచి 11 గంటల మధ్య సీఎం రేవంత్ రెడ్డి మద్దులపల్లిలో ల్యాండ్ అవుతారని అన్నారు. హెలీ ప్యాడ్ నుంచి పైలాన్ వరకు నడక మార్గంలో సీఎం వస్తారని అక్కడ గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పైలాన్ వద్ద అవసరమైన అలంకరణ పనులు పూర్తి చేయాలని అన్నారు. జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన యార్డు, కూసుమంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించే కార్యక్రమాలకు సంబంధించిన పైలాన్ శనివారం వరకు సిద్ధం అవుతుందని అన్నారు. పైలాన్ వద్ద భూమి పూజ నిర్వహించి సభ ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. హెలీ ప్యాడ్ వద్ద వివిఐపీలు, మంత్రుల, సీఎం కాన్వాయ్ వాహనాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందని మిగిలిన ప్రజాప్రతినిధుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం సభ వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కొన సాగుతున్న జాదూగర్ సికందర్ మేజిక్

**ఈ నెల 18 తో ఆఖరు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో జాదు ప్రపంచం సూపర్ స్టార్ జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో 2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జనవరి ఒకటవ తేదీన ప్రదర్శింపబడు తోంది. తన మ్యాజిక్ లో వినోదం , విజ్ఞానం, ఉత్కంఠ తను పొందు , చేస్తున్న మాయాజాలం ఆ బాల గోపాలన్ని ఆకట్టుకొంటోంది. మొత్తం 72 మాయాజాల అంశాల ప్రదర్శనలు రెండు గంటల పాటు ప్రేక్షకులను కట్టి పడవేస్తున్నాయి. రెప్పపాటులో కళ్ళ ముందు జరిగే అద్భుతాలు మైమరిపించటం ఒక మధురానుభూతిని , ఆహ్లాదాన్ని చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని అలరిస్తున్నాయి. ఒక స్త్రీ మెడను కత్తిరించటం , పెట్టెలో బంధిస్తే ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్ష మవ్వడం, చింపాంజీ , డైనోసార్‌లప్రహసనాల వంటివి సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. యువ మేజీషియన్ జాదుగర్ సికందర్ ఇంద్రజాల , మహేంద్రజాల ప్రదర్శనలు ఈనెల 18వ తేదీతో భక్త రామదాసు కళాక్షేత్రంలో ముగియనున్నాయి.

**కాకకరవాయి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో**

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



తిరుమలాయపాలెం జనవరి 16 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఎస్సీ కాలనీలో బిజెపి తిరుమలాయపాలెం మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాసు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు



వుడుగుల మధు, ప్రధాన కార్యదర్శి వేణు, సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలు ఎంత ఉత్సాహంతో ఈ యొక్క ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. 1.బహుమతిగా గౌతమి 2.బహుమతిగా సిరివెన్నెల 3. ధర్మపురి గౌతమి గెలుచుకోవడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో కాకరవాయి గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, ఉప సర్పంచ్ కొత్తపల్లి వినోద, వార్డ్ నెంబర్ షేక్ పాషా, మరియు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

**ఖమ్మం జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జనవరి 18న జరుగనున్న



ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనపై అధికారిక సమాచారం, మినెట్ టు మినెట్ షేడ్యూల్ వచ్చే లోపు అవసరమైన సన్నద్ధత ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. జనవరి 18న ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లి హెలిప్యాడ్ లో ల్యాండ్ అయి జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కూసుమంచి 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ల ఆవిష్కరణ, అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు జరగాలని, ముఖ్యమంత్రి కాన్వాయ్ లో వినియోగించే వాహనాలను ముందస్తుగానే చెక్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలలో పూర్తి బందోబస్తు ఉండాలని, అవసరమైన అగ్నిమాపక



వాహనాలు, అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.అబశ్రీశ్రీ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల, సర్దార్ పటేల్ స్టేడియం వద్ద హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని, అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు. జిల్లాలోని సీనియర్ వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న అతిథి గృహాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని, ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాణ్యమైన స్నాక్స్ అందజేయాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సర్టిఫై చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విధులు నిర్వహించే అధికారులకు ప్రత్యేకమైన ఐడి కార్డులు అందించాలని, మీడియాతో సమన్వయం చేసుకుంటూ మంచి కవరేజ్ వచ్చే విధంగా చూడాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి బ్రీఫ్ నోట్స్ శాఖల వారిగా అధికారులు తయారు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలి

**కొమ్ము రమేష్ పాటకు పాతికేళ్లు సన్మాన సభలో ఎస్సై జగదీష్...**

**సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను**



తిరుమలాయపాలెం జనవరి 16 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీల్లో భారీగా మహిళలు పాల్గొన్నారు సాయంత్రం జరిగిన సభలో తిరుమలాయ పాలెం మండల ఎస్సై జగదీష్ పాల్గొని ప్రసంగించారు. ఈ యొక్క సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిరుపేద కుటుంబంలో పుట్టి కళాకారుడుగా రాణిస్తూ గుంటూరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలో కొత్తపల్లి కొత్తపల్లి శేషు గారి దర్శకత్వంలో మహాశయులు మళ్లీ పుట్టండి అనే లఘు చిత్రానికి ఉత్తమ లఘు చిత్రం గా అవార్డు రాటవం జరిగింది



ఇందులో నటించిన కొమ్ము రమేష్ అజిత లకు అవార్డు రావడం మన గ్రామానికి మండలానికి గర్వకారణం అని ఆయన అన్నారు. అట్లాగే దొడ్డి కొమరయ్య సినిమా దర్శకుడు మహాలంక సేనాపతి గారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథిగా కొమ్ము రమేష్ ప్రపంచ వేదికల మీద రాష్ట్రములో జిల్లాలో గ్రామాలలో జానపద కళల్లో గత 25 సంవత్సరాల నుండి వందల వేల ప్రోగ్రామ్స్ ఇస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న రమేష్ ని అభినందించడం జరిగింది. పోస్టల్ డిపార్ట్మెంట్ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ జూగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో జరిగే రుగ్మతలు వివక్షలపై పాట పాడుతూ చిత్రాలు నటిస్తూ ప్రజలను చైతన్యం పరుస్తున్న గాయకుడు నటుడుగా కొమ్ము రమేష్ కొమ్ము అజిత అని కొనియాడారు. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కొమ్ము రమేష్ తన చిన్నతనం నుంచే పేద ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తన పాటలు ఆటలు ఆడుతూ సమాజాన్ని జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించాడని ఆయన అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఎస్ఐ జగదీష్ గారు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ప్రథమ బహుమతి కొమ్ము లెనిన్ కుమారి, రెండవ బహుమతి పి నాగజ్యోతి, మూడో బహుమతి టి అశ్విని, నాలుగో బహుమతి కొమ్ము కృష్ణవేణి, ఐదో బహుమతి కొమ్ము వెన్నెలకు అందజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వెగనాటి మంగతాయారు, దొండేటి సుగుణమ్మ వారితోపాటు సర్పంచ్ ధారావత్ సుజాత సర్పంచి, కామల్ల సువార్త సర్పంచి, చిర్ర నర్సమ్మ సర్పంచి, ఆరంపుల వినోద, సోషల్ యాక్టివిటీ మట్టి ప్రసాద్, ఐకెపి ఎపిఎం కలకోట సంపత్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్ము వెంకట బిక్షమయ్య, ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్, కొలిచలం స్వామి, నిర్సుల వెంకటేష్ ,కొమ్ము వీరబాబు, జబర్దస్త్ డైరెక్టర్ పెరుగు విజయ్ కుమార్, అబ్దుల్ రెహమాన్ సామ్రాజ్యం జయ వీరితోపాటు రాత్రి నిర్వహించిన దుంధాం కార్యక్రమంలో కళాకారులు ఆడి పాడిన పాటలను ప్రజలు అలరింపజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలబోయిన ముత్తయ్య, కొమ్ము వెంకన్న, బొజ్జ ముత్తయ్య, కొలిచలం స్వామి, పప్పుల ఉపేందర్, ప్రసాద్, దొండేటి నిర్మల్ రావు, పిట్టల పాపారావు, రామనబోయిన రవి, సోమ పొంగు రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు

**దాసుల కమిటీ ఆధ్వర్యంలో...**

**విజేతలకు బహుమతులు**

**అందజేసిన ఎమ్మెల్యే.**

**ఆకట్టుకున్న ముగ్గులు.**



ఏన్కూర్,నేటిశుభోదయ::సంక్రాంతిపర్వదినాన్ని పురస్కరించుకొని దాసుల కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఏన్కూరు మండల కేంద్రంలోని సీతారాం నగర్ కాలనీకి చెందిన దాసరి కమిటీ ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీలో నిర్వహించారు. ముగ్గుల పోటీలలో చిన్న ,పెద్ద అనే తేడా లేకుండా ఉత్సాహంగా మహిళలు పాల్గొన్నారు. సంక్రాంతి విశిష్టతను తెలియ పరిచే విధంగా రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలో విజేతలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మహిళలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేసి మన సంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడుతూ మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారని అదేవిధంగా మహిళలు అని రంగాల్లో అభివృద్ధిని సాధించాలని ఆయన కోరారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు అన్ని విధాల ప్రాధాన్యత కల్పిస్తుందని తద్వారా మహిళలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పంటలు చేతి కొచ్చిన రైతులు పల్లెల్లో ఉత్సాహంతో సంక్రాంతి పండుగ ఇంటింటా జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం మొదటి బహుమతి అభిమళ్ళ పల్లవి, ద్వితీయ బహుమతి తడకమళ్ళ లక్ష్మీ కీర్తి, తృతీయ బహుమతి గుజ్జు కృష్ణవేణి లకు బహుమతులు ప్రధానం చేశారు. ముందుగా దాసులు కమిటీ సభ్యులు వైరా ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. బహుమతులు స్పాన్సర్ చేసిన మేడ ధర్మారావు కు దాసుల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వైరా ఎమ్మెల్యేను శాలువా తో ఘనంగా సన్మానించారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేత లు గా మేడ స్వర్ణలత, కొప్పుల ప్రభావతి రెడ్డి, ఆవుల నరసయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఎస్సై సంధ్య, మార్కెట్



కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, కొప్పుల ప్రభావతి రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరావు, మాలోతు నరసింహారావు, దాసరి కమిటీ సభ్యులు పూ దూరి శేషయ్య, మల్లు బిక్షం, ధర్మపురి రమేష్, అబిమల్ల నాగేశ్వరరావు, మల్లు పెద్ద నరసింహారావు, ఎమ్మెస్ గోపాలరావు, అబిమళ్ళ మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సూరయ్యపల్లి లో పల్లె దవాఖాన ప్రారంభోత్సవం

## పల్లె దవాఖాన ప్రజలకు ఎంతో మేలు

## సర్పంచ్ ఆర్ల నాగరాజు

## ఉప సర్పంచ్ అరెల్లి సుచిత- వరుణ్ గౌడ్



మంథని, జనవరి-16, నేటిశుభోదయ: పల్లె దవాఖాన తో పల్లె ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని సూరయ్యపల్లి గ్రామం లో పల్లె దవాఖాన ను గ్రామ ఉప సర్పంచ్ అరెల్లి సుచిత-వరుణ్ తో కలిసి సర్పంచ్ ఆర్ల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు కు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జైపాల్, ఎంఎల్ హెచ్ పీ శ్రావణి, ఏఎన్ ఎం శ్వేత, ఆశ వర్కర్లు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, పెద్దపల్లి సోషల్



మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు, విజయ, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయి పల్లెలో సంక్రాంతి సంస్కృతిక సంప్రదాయాల సువర్ణ కాంతి

## నూతన సర్పంచి గూడూరు ఉపేందర్ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి తెప్పోత్సవం



తిరుమలాయపాలెం జనవరి 16 ( నేటి శుభోదయ): పొలాలపై పట్టపసిడి మెరుపులు చిందిస్తున్న వేళ ఇంటింటి ముగ్గుల సందడి గాలిలో పండుగ సువాసన.... అలాంటివేల కాకరవాయి గ్రామ సంక్రాంతిని ఘనంగా జరుపుకుంటూ పల్లె పండుగ కొత్త వెలుగులు అందింది. గ్రామ పెద్దల ఆశీస్సులు అనుభవాల నడుమ శ్రీ వేణుగోపాల స్వామి తెప్పోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నూతన సర్పంచి గూడూరు ఉపేందర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించబడింది.కాకరవాయి పెద్ద చెరువులో నీటిపై తేలే ఆడియో తప్ప దీపాల వెలుగులో మెరిసిన స్వామి వేణుగోపాల స్వామి విగ్రహం,హరిదాసుల సంకీర్తనలు ఆ దృశ్యం ప్రతి భక్తుడి హృదయాన్ని పవళింపజేసింది. ఈ వేడుకలను అన్నింటిని ముందుండ నడిపించింది నూతన గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ సంప్రదాయాలకు అద్దం పట్టేలా అందరిని కలుపుకుపోయేలా పల్లె సంస్కృతికి ప్రాణం పోసేలా ఆయన ఆధ్వర్యంలో వేడుకలు సజావుగా సాగాయి. సర్పంచ్ గూడురూ ఉపేందర్ మాట్లాడుతూ ఇలాంటి పండుగలు పల్లెలు ఒక్కటిగా జట్టు కడతాయని అని అభినందించారు. ఈ కార్యక్రమంలోయువత ఉత్సాహం మహిళల ముగ్గులు అందాలు పిల్లల ఆనందాల కేరింతలు



అన్నీ కలిసి కాకరవాయిని ఒక పండుగ ప్రాంగణంగా మార్చాయి. ఈ సంక్రాంతి కాకరవాయి గ్రామానికి కేవలం పండగ మాత్రమే కాదు సంప్రదాయ ఐక్యత భవిష్యత్తుకు నమ్మకాన్ని ప్రతీకగా నిలిచింది. "పల్లె బతుకు పండగే బిబిఆ ప్రాణానికి కాకరవాయి నిలువెత్తు నిదర్శనం ఈ కార్యక్రమంలో నూతన సర్పంచి గూడూరు ఉపేందర్ సతీ సమేతంగా పాల్గొని స్వామివారిని తిలకించారు, ఈ కార్యక్రమంలో గూడూరు ఉపేందర్ తో పాటు వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండెబోయిన ముత్తయ్య, కొలిశెట్టి బిక్షం,గుంటి సురేష్, వి దేవేందర్, గూడూరు ఉమామహేశ్వరరావు,గుండా గోవర్ధన్,గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు.

# మేకల తండాలో సంక్రాంతి సంబరాలు

## సంప్రదాయం, సంస్కృతి, సౌభ్రాతృత్వం

## పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని

## ముగ్గుల పోటీలు నిర్వహించిన బానోత్ లక్ష్మి బద్రు నాయక్



తిరుమలాయపాలెం జనవరి 16 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం మేకల తండ గ్రామపంచాయతీ లో సంక్రాంతి పండుగను రంగుల రంగులతో సంప్రదాయలతొ ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించింది. పల్లె వాతావరణం అంతా పండుగ శోభతో ఉట్టిపడుతూ ప్రతి ఇంటి ముందు వేసిన అందమైన ముగ్గులు సంక్రాంతి సందడిని మరింత పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో



మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీ నిర్వహించగా గ్రామంలోని మహిళలు యువతలు ఉత్సాహంగా పాల్గొని కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ముగ్గులు గ్రామానికి కొత్త కలలను తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమలాయపాలెం అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించి, గ్రామీణ పండుగల ప్రాముఖ్యతను కొనియాడారు. సంక్రాంతి వంటి పండగలు సమాజంలో ఐక్యతను పెంపొందించి సంప్రదాయాలను తరతరాలకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు వార్డు సభ్యులు యువజన సంఘాల ప్రతినిధులు మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని సంబరాలను విజయవంతం చేసినారు. మేకల తండ గ్రామపంచాయతీలు నిర్వహించిన ఈ సంక్రాంతి వేడుకలు పల్లె సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బానోత్ బాబురావు, బానోత్ బుజ్జి, బానోతు వీరమ్మ, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

## శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా : శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

# మద్దులపల్లిలో వర్చువల్ గా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## జయప్రదం చేయాలని మంత్రి పొంగులేటి పిలుపు

# 18న పాలేరుకు సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం, పాలేరు, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న (ఆదివారం) జిల్లాలో పర్యటించ నున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను మద్దులపల్లిలో వర్చువల్ గా చేయనున్నారు. ఈ పర్యటనను పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కోరారు.

### అభివృద్ధి పనుల వివరాలు

కూసుమంచి : 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన.



మద్దులపల్లి : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ మరియు నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవం. జేఎన్టీయూ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన.

లింక్ కెనాల్ : మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ పథకం) నిర్మాణ పనులకు శంకుస్థాపన.

త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సన్నాహక సమావేశసభను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహిస్తారు.

### భారీగా తరలిరావాలని పొంగులేటి పిలుపు

ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాలకు ఏదులాపురం మున్సిపాలిటీతో పాటు పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సీఎం పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి కోరారు.

# మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం....

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల జనవరి 16, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, డి.సి.సి. అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ అంతర్గత రహదారులు నిర్మించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు పథకం ఫలాలు అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అమృత్ పథకంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1వ వార్డు అల్లూరినగర్‌లో 73 లక్షల 46 వేల రూపాయలు, 2వ వార్డు తిలక్‌నగర్‌లో 72 లక్షల 56 వేల రూపాయలు, 7వ వార్డులో 72 లక్షల 56 వేల రూపాయలు, 8వ వార్డు చైతన్య కాలనీలో 1 కోటి 89 లక్షల రూపాయలు, 9వ వార్డు ఆర్.ఆర్. నగర్‌లో 46 లక్షల



రూపాయలు, న్యూ తిమ్మాపూర్‌లో 52 లక్షలు 50 వేల రూపాయలు, ఓల్డ్ తిమ్మాపూర్‌లో 44 లక్షల 50 వేల రూపాయలు, 12వ వార్డు గాంధీనగర్ ప్రాంతంలో 6 లక్షలు 17 వేల రూపాయలు, 13వ వార్డు ఆమ్‌నగర్ ప్రాంతంలో 6 లక్షల 17 వేల రూపాయలు, 14వ వార్డు మల్లికార్జున నగర్ ప్రాంతంలో 27 లక్షల 22 వేల రూపాయలు, 16వ వార్డు గంగా కాలనీలో 34 లక్షల 64 వేల రూపాయల అంచనా వ్యయంతో టి.యు.ఎఫ్.ఐ.డి.సి., డి.ఎం.ఎఫ్.టి., సి.ఎస్.ఆర్., నగర అభివృద్ధి నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో గల ప్రతి ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను ప్రణాళికబద్ధంగా వినియోగించి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వేసవిలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం క్రింద నీటి ట్యాంకులు, ఇతర అనుబంధ పనులను చేపట్టి కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చేందుకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశ సంపద రక్షణలో కమ్యూనిస్టులు

## చారిత్రిక ఘటనలో భాగస్వాములు కండి

## మా నినాదాలే పరిపాలనా నిర్ణయాలు

## స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర పాలకులు

## మీడియా సమావేశంలో కూనంనేని

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే సభ చరిత్రలో నిలిచి పోనుందని, ఈ చారిత్రిక ఘటనలో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం సభ కమ్యూనిస్టుల పురోగమనానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదం లక్ష్యంతో పోరాడిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు, అధికారంలో ఉన్నా లేకున్నా మా నినాదాలే పాలకుల విధాన నిర్ణయాలుగా మారాయని గతంలో బ్యాంకుల జాతీయకరణ, మిగులు భూముల పంపిణీ, దున్నే వానికే భూమి సహా పలు సంక్షేమ పథకాలు, కమ్యూనిస్టు నినాదాలు, పోరాటాల కారణంగానే చట్టాలుగా మారి అమలయ్యాయని కూనంనేని తెలిపారు. 21వ శతాబ్దంలోనూ జాతీయ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనన్నారు. దేశ సంపద రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణను కమ్యూనిస్టులు బాధ్యతగా స్వీకరించారని కమ్యూనిస్టులు లేకుంటే ఎలసి, బ్యాంకులు, రైల్వేలు, కోల్ ఇండియా సహా దేశీయ సుప్రసిద్ధ సంస్థలు ఎప్పుడో ప్రైవేట్ శక్తుల పరమయ్యేవని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం ప్రజాసంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసమేనన్నారు. ఏ స్వేచ్ఛ కోసం పోరాడి స్వాతంత్ర్యం తెచ్చుకున్నామో అదే స్వేచ్ఛను బిజెపి హరించివేస్తుందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థి, యువజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కే క్రమంలోనే పాలకులు యూనియన్ల రద్దు అంటున్నారని మరో పక్క అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. 1925లో సిపిఐ ఆవిర్భావించిన తర్వాత నిర్బంధాల నడుమ నిషేధానికి గురైందని కమ్యూనిస్టుల భావాజాలంతో అనేక మంది కాంగ్రెస్లో చేరి సోషలిస్టు సిపిఐ పోరాడు తుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కే




క్రమంలోనే పాలకులు యూనియన్ల రద్దు అంటున్నారని మరో పక్క అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. 1925లో సిపిఐ ఆవిర్భావించిన తర్వాత నిర్బంధాల నడుమ నిషేధానికి గురైందని కమ్యూనిస్టుల భావాజాలంతో అనేక మంది కాంగ్రెస్లో చేరి సోషలిస్టు విభాగం ఏర్పాటు చేసి పోరాటం చేశారని కూనంనేని తెలిపారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం కమ్యూనిస్టు నాయకుడు అస్లాత్ మహని తొలిసారి ఇచ్చాడని ఆ నినాదాన్ని భగత్సంగ్ విశ్వవ్యాపితం చేశాడన్నారు. కమ్యూనిస్టుల ప్రత్యామ్నాయమే సరైన ప్రత్యామ్నాయమని ఆయన తెలిపారు. చిట్టగాంగ్, గదర్, తెబగా, వాయిలార్, పోనప్ప సహా పలు పోరాటాలను నిర్వహించిన వారంతా సిపిఐలో చేరారన్నారు. మీరట్, కాన్పూర్, విషాద సహా పలు కుట్ర కేసులను ఎదుర్కొని నిలబడ్డ సిపిఐ మరో వందేళ్లయినా ప్రజల పక్షాన నిలబడేందుకు సిద్దమేనని సాంబశివరావు తెలిపారు. వందేళ్ల వేడుక భవిష్యత్తు పోరాటలకు స్ఫూర్తిని ఇవ్వనుందన్నారు.

### రెండవ శతాబ్దంలోనూ ప్రజా పోరాటాలు : ప్రకాష్ బాబు

శతాబ్ద కాలం పాటు పోరాటం సాగించిన సిపిఐ రెండవ శతాబ్దంలోనూ ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్బాబు తెలిపారు. మీడియా సమావేశంలో ప్రకాష్ బాబు మాట్లాడుతూ 2024 డిసెంబర్ 24 శతాబ్ది ఉత్సవాలు కాన్పూర్లో ప్రారంభమయ్యాయని ముగింపు కమ్యూనిస్టు ఖిల్లా ఖమ్మంలో ముగుస్తున్నాయన్నారు. శతాబ్ద కాలం ప్రజల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం పనిచేశామని అదే సిద్ధాంతం, లక్ష్యంతో భవిష్యత్తులోనూ పోరాడతామన్నారు. మతోన్మాద శక్తులను నిలువరించే శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు.

### మూడు ప్రదర్శనల ద్వారా సభా స్థలికి బాగం

మూడు ప్రదర్శనల ద్వారా ప్రజలు బహిరంగ సభా స్థలికి చేరుకుంటారని ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. పెవిలియన్ మైదానం నుంచి జనసేవాదళ్ ప్రదర్శన ప్రారంభమవుతుందని దీనికి రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాగం హేమంతరావు, నాయకత్వం వహిస్తారని తర్వాత కళాకారుల వృత్తి సంఘాల ప్రదర్శన ఉంటుందన్నారు. రెండవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమవుతుందని దీనికి జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసి, సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మూడవ ప్రదర్శన నయాబజార్ కళాశాల కాల్వొడ్డు నుంచి ప్రారంభమవుతుందని దీనికి ఏపి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి దండి సురేష్ నాయకత్వం వహిస్తారని హేమంతరావు తెలిపారు. మూడు ప్రదర్శనలు సరిగ్గా మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతాయని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద మూడు ప్రదర్శనలకు జాతీయ నాయకులు స్వాగతం పలికేందుకు వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళారూపాల ప్రదర్శనకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన డాక్టర్ కాప మురళీకృష్ణ



**నేటి శుభోదయ : నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని సాయిబాబా మందిరంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాప మురళీకృష్ణ దాల్ మిల్ అసోసియేషన్ జిల్లా నాయకులు నంబూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కృతమైంది ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తూ నూతన వరవడితో ముందుకు సాగుతున్న నేటి శుభోదయ దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలని అన్నారు ప్రభుత్వ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు వెలుగులోకి పరిష్కార దిశగా నేటి శుభోదయ దినపత్రిక తీసుకొచ్చి అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు నేటి శుభోదయం దినపత్రిక యాజమాన్యానికి మీడియా ప్రతినిధులకు నియోజవర్గ ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు చెరుకూరి శ్రీనివాసరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు**

## బోధనంపల్లి గ్రామపంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

### గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా మండల స్థాయి తనిఖీలు



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: మండల పరిధిలోని బోధనంపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ నాగేశ్వర్ తో కలిసి గ్రామపంచాయతీ నర్సరీ మరియు సెగ్రిగేషన్ షెడ్‌లను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాల్సిన అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని, తడి చెత్తతో కంపోస్టు ఎరువును తయారు చేసి వ్యవసాయానికి ఉపయోగించుకోవచ్చని వివరించారు. అలాగే పొడి చెత్త ద్వారా నిధులను సమకూర్చి గ్రామపంచాయతీ పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ రవిచంద్ర కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీ ఈ. నాగేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## వరంగల్ క్రాస్ రోడ్లో ని అరుణ వర్ణం పరిశీలన

### కామ్రేడ్స్కు కితాబిచ్చిన సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్ బాబు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: సిపిఐ శతాబ్ది వేడుకలలో భాగంగా ఖమ్మం నగరం తో పాటు సిపిఐ గ్రామాలు ఎరుపెక్కిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ అరుణ వర్ణాన్ని పులుముకుంది. కాగా శుక్రవారం సిపిఐ జాతీయ కార్యదర్శి ప్రకాష్ బాబు , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ స్థాయిలో శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైన తీరుపై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తో పాటు కామ్రేడ్స్కు అభినందనలు తెలిపారు. అనంతరం అక్కడే ఓ టీ స్టాల్ లో తేనేటి విందును స్వీకరించి, బహిరంగ సభ విజయవంతానికి చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడే ఉన్న కార్యకర్తలతో ఆప్యాయంగా ముచ్చటించారు . ఈ సందర్భంగా ఏర్పాట్లలో ఓ చిన్నారి నిమగ్నమవడంపై లాల్ సలాం కామ్రేడ్ అంటూ అభినందించారు. ఇదిలా ఉండగా ఖమ్మం బైపాస్ రోడ్డు సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు దాకా ఫ్లెక్సీలు, తోరణాల ఏర్పాటుపై వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, మున్సిపాలిటీ నాయకుడు దండి రంగారావు, డివిజన్ల సిపిఐ సెక్రటరీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## సరిహద్దుల్లో కత్తులు దూసిన కోళ్లు

### భారీగా చేతులు మారిన సొమ్ములు



వైరా శుభోదయ: వైరా మండలంలో సంక్రాంతి సంబరాలు అంబురానంటాయి ఏటా సంక్రాంతికి జరిగినట్టే ఈఏడాది కూడా ఉమ్మడి జిల్లాకు సరిహద్దుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్లోని పలు గ్రామాల్లో కోడిపందాలు జోరుగా సాగాయి వైరా మండలం నెమలి సరిహద్దుల్లో ఉన్న ఊటుకూరు గ్రామంలో కోళ్ల కత్తులు బిర్రులు రక్తసిక్తం అయ్యాయి నిబంధనలు ఎన్ని ఉన్నా పందెం రాయుళ్లు మాత్రం సంప్రదాయాలను కొనసాగించారు. ఈ పందాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తిరువూరు విస్సన్నపేట నూజివీడు గంపలగూడెం నెమలి లింగాల తదితర ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో కోడి పందాలు జరిగాయి ఆ స్థావరాలు వద్ద ప్రత్యేకంగా మద్యం దుకాణాలు పేకాట గుండాట ఇతర జూద స్థావరాలు ఏర్పడ్డాయి దీంతో మందు బాబులు జూదం రాయుళ్లకు పండగే పండగ అన్నట్టుగా కనిపించింది. కోడిపందాల నేపథ్యంలో ఏపీ వైపు వెళ్లే ప్రతి వాహనాన్ని దాచాపురం క్రాస్ రోడ్డు వద్ద జిల్లా సరిహద్దుల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు బిర్రుల వద్ద కారు బైకు పార్కింగ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులు ద్విచక్ర వాహనానికి రూ50 కారుకురూ 100 చొప్పున వసూలు చేశారు అలా ఈ పందెంలో లక్షలాది రూపాయలు చేతులు మారగా గు ఉశీమ్మడి జిల్లాకు చెందిన చాలామంది పందెం రాయుళ్లు రూ లక్షలు పోగొట్టుకున్నట్టు సమాచారం ఏది ఏమైనా కోడిపందాలు సంక్రాంతి కోసం ఏపీకి వెళుతున్నా వారి వాహనాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా రహదారులు సందడిగా మారాయి.



## అష్టగుర్తిలో ఘనంగా ముగ్గుల పోటీలు



వైరా నేటి శుభోదయ: వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా శ్రీ కోదండ రామాలయం ప్రాంగణం నందు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి చిత్తారు అనంతరాములు జ్ఞాపకార్థం చిత్తారు నాగరాజు, ద్వితీయ బహుమతి చిత్తారు శ్రీ యాన్వి తల్లిదండ్రులు చిత్తారు సిద్దు, శ్రీలత దంపతులు, మూడవ బహుమతి వీరవల్లి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి మేనల్లుడు వెచ్చ నాగేశ్వరరావు స్పాన్సర్ చేశారు. మొదటి బహుమతి గుమ్మా రమ్య, ద్వితీయ బహుమతి గుమ్మా రోషిని, తృతీయ బహుమతి ఎం.కళ్యాణి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, ఉప సర్పంచ్ గుమ్మ స్వరూప, సిపిఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి చిత్తారు నాగరాజు, సీనియర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు కందుల ఓంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ లో డ్రా

### జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు భీంగల్,ఆర్మూర్,బోధన్ మున్సిపాలిటీల వార్డులకు మహిళా రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17న (శనివారం) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ డ్రా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. భీంగల్ మున్సిపాలిటీకి సంబంధించిన వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.00 గంటలకు డ్రా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ మున్సిపాలిటీ వార్డుల ఖరారుకై ఉదయం 10.15 గంటలకు,బోధన్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 10.30 గంటలకు,నిజామాబాద్ నగర పాలక సంస్థ డివిజన్లలో మహిళా రిజర్వేషన్ల ఖరారు కోసం ఉదయం 11.00 గంటలకు డ్రా ప్రక్రియ కొనసాగుతుందని సూచించారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం క్రీడలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### కొలన్ గూడలో ప్రీమియర్ లీగ్6 కెపిఎల్ ముగింపు

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 16:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కొలను గూడ లో.. ప్రీమియర్ లీగ్6 కే.పీ.ఎల్ 2026 మ్యాచ్ ని ప్రారంభించారు ఈ యొక్క మ్యాచ్ 28-12-2025 నుండి15-01-2026 వరకు ప్రతి ఆదివారం టీం కి రెండు మ్యాచ్లు





కొనసాగుతుందని తెలిపారు గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుంది కావున గ్రామ సర్పంచ్ గొరికేల బీరప్ప మరియు ఉపసర్పంచ్ బండ వేణు వార్డు మెంబర్లు. బండ విజయ శ్రీనివాస్,రాసూరి జ్యోతికరన్, బండ జగన్, ఆధార్ల వెంకటేష్, ఆధర్ల శ్రీకాంత,. మాజీ సర్పంచ్ గీతా గణేష్ ఉపసర్పంచ్ విజయ శ్రీనివాస్ లో మరియు... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండరాజు, కర్రే బాలకృష్ణ,మదునూరి రవి, బండ శ్రీనివాస్ (లడ్డు), బండ శ్రీకాంత్,బండ మల్లేష్, గౌర బీరప్ప, గ్రామ పెద్దలు యువకులు విచ్చేసి గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం క్రీడాకారులకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు బహుమతులు అందించడం జరిగింది..

**మొదటి బహుమతి....20,000**

**ఫియర్లెస్ ఫైటర్స్ టీమ్ మెంబర్స్**

కెప్టెన్ బండ రాము, వైస్ కెప్టెన్ శేఖర్, రాజు, వేణు,రాకేష్,వేణు, సలీం పాషా,మధు, అర్జున్,లోకేష్,సాయికుమార్, అభిరామ్,మని,బన్నీ, రెండవ బహుమతి.....10,000

**రూల్ బ్రేకర్స్ టీమ్ మెంబర్స్ :-**

కెప్టెన్:- పోతురాజు మహేష్ గౌడ్,( సచిన్) వైస్ కెప్టెన్:- ఆధర్ల కర్ణాకర్,( యు వి ) శ్రీకాంత్, పోతురాజు శేఖర్ గౌడ్,( ధోని) శివకుమార్,శ్రీకాంత్ యాదవ్, నరేష్, పవన్ కళ్యాణ్, విక్రమ్ (హార్దిక్), సురేష్,కిషోర్ యాదవ్, సయ్యద్ అహ్మద్ పాషా, ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ గొరిగెల బీరప్ప గ్రామ ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి, కనుమ, పండుగ శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా మకర సంక్రాంతి..కనుమ వేడుకలు

### సంక్రాంతి అంటే..సాంస్కృతి..సంప్రదాయాలకు మేళవింపు. ఇళ్ల ముంగిట్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు. సూర్యుడు మకర రాశిలోకి సంక్రమణమే సంక్రాంతి పండుగ. కనుమ పండుగనాడు రైతన్నలు ఆవులు..ఎద్దులతో ఉన్న అనుబంధం



వైరా నేటి శుభోదయ: సంక్రాంతి..కనుమ పండుగ వేడుకలను వైరా మండల ప్రజలు ఘనంగా నిర్వహిం చారు. ఇంటికి వచ్చే పాడి పంటలు..కమ్మనైన పిండివంటలు..చలికాచే భోగి మంటలు..సంతోషంగా కొత్తజంటలు..ఏటేటా సంక్రాంతి..ఇంటింటా సరికొత్త కాంతి అని సంక్రాంతి గురించి వివరించాడో కవి..సంక్రాంతి వచ్చిందంటే చా లు..చిన్న..పెద్ద అనే తేడా లేకుండా అందరిలో ఉన్న సంతోషం తోనికిసలాడు తుంది. ఇంటికి వచ్చిన పంటలతో రైతులఇళు కళకళలాడుతూ..అల్లుళ్లు..ఆ డపడుచులతో సందడిగా మారాయి. భోగి పండ్లు చిన్నారులపై పోసి పెద్దలు దీవి స్తుంటే..పట్టు పరికిణిలు కట్టి తెలుగింటిఆడపడుచులు..యువకులు బి జీగా గడిపినారు. మకర సంక్రాంతిపండుగఅంటేనే.. సాంస్కృతి సంప్రదాయా ల మేళవింపు. వెలుగులు చేర్చుకోవడానికి చేసే పయనం అని అర్థం. సూర్యు డు మకర రాశిలోకి ప్రవేశించే ఈనాటి నుంచి చలి పారద్రోలే..వెచ్చని వెలుగు లు స్వాగతం పలుకుతాయి. మకర సంక్రాంతి రోజు సూర్యోదయం ముందే ని ద్రలేచి నదిస్నానం ఆచరించారు. తొలిరోజు భోగి..రెండవ రోజు మకర సంక్రాం తి..మూడవం రోజుకనుమ.. పండుగను నిర్వహించారు. ఇళ్ల ముంగిట్లలో రం గురంగుల ముత్యాల ముగ్గులు..ఆకాశంలో ఎగిరిన గాలి పతాంగులు..హరి దాసుల కీర్తనలు..గంగిరెద్దుల విన్యాసాలు.. సకినాలు.. కారపూస.. పులి హోరంగుమగుమలు.. ఆడపడుచులు.. చిన్నారులసందడి..ఆటపాటలు..జ్ఞాపకాలుఆనందాలు..బంధుమిత్రుల కోలహాలం..దేవాలయాలలో స్వామివార్లకువిశేష పూజలు..అర్చనలు వెరసి మండలం అంతటా సంక్రాంతి మయమైంది. ప్రత్య క్ష దైవం సూర్య భగవానుడు..మకర రాశిలోకి ప్రవేశించడంతో ఉత్తరాయణ పుణ్యకాలంప్రారంభమైనది. సూర్యుడు మకర రాశిలోకి సంక్రమణమే సంక్రాం తి పండుగగా వైరా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు ఆనం ద ఉత్సవాలతో జరుపుకున్నారు. సంక్రాంతి పండుగకు ముందు వచ్చే భోగి.. పండుగను వైభవంగా నిర్వహించుకోగా..సంక్రాంతి తర్వాత రోజు వచ్చే కను మ పండుగనుప్రజలుజరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భముగా వా డ వాడలా పలు సంస్థలు నిర్వహించిన ముగ్గులపోటీలు.. నూతనశోభనుతెచ్చిపెట్టాయి. ధనుర్మాసఉత్సవాలల భాగంగా..పలుదేవాలయాలలో గోదా.. రంగ నాథుల స్వామివారి కళ్యాణాన్ని వేద పండితులు నిర్వహిం చారు. దేవా లయాలలో భక్తులు తమ తమ ఇష్టదైవాలను దర్శించుకొని..విశేష పూజలు చేసి తరించారు. దీంతో ఆలయాలలో భక్తులతో కిటకిట లాడాయి. తెల్లవారు జామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి..వాకిట్లో సూర్యరథంతో రంగు రంగుల రంగవల్లులు వేసి..ఇళ్లకుమామిడితోరణాలు..కొబ్బరి మట్టలతో అం దంగా అలంకరించారు. తమ తమ ఇష్టదైవాలను దీపారాధనలతో పూజించా రు. కుటుంబ సభ్యులు తమ తమ బంధు మిత్రులతో కలిసి రుచికరమైన వం టలను ఆరగించి.. ఆనందోత్సవాలతో గడిపారు. తమ తమ ఇళ్లల్లో బొమ్మలకొలువులు నిర్వహించి.. ముత్తయిదువులు..పేరంటాలతో వాయినాలను పర స్పరం ఇచ్చిపుచ్చుకున్నారు..దేవతల పగటి కాలంగా చెప్పుకునే ఈ ఉత్తరా యన పుణ్య కాలంలో సూర్యభగవానుడిని ఆరాధించి లోక బాంధవుడు అనుగ్రహానికి పాత్రులయ్యారు .రైతులు వారి పశువులను..ఇంటి కుటుంబ స భ్యులతో ఒకరిగా చూసుకుంటారు. పశువులు సంవత్సరం అంతా ఎంతో స హాయం చేస్తాయి. కనుమ పండుగనాడు.. రైతన్నలు ఆవులు..ఎద్దులతో తమ కున్న అనుబంధాన్ని చాటుకున్నారు. ఉదయమే ఇండ్ల వద్ద పశువులను శుభ్రముగా కడిగి..నుదుట పసుపు..కుంకుమలతో బొట్టు పెట్టి..వాటి మెడలో గల గలమనే మువ్వలుపట్టీలుకట్టారు. వాట కొమ్ములకు కూడా ప్రత్యేకంగా రంగు లు వేసి అలంకరించారు. తర్వాత వాటికి హారతి ఇచ్చి పూజలు చేశారు. కొత్త ధాన్యంతో వండిన పొంగలిని వాటికి తినిపించారు. వ్యవసాయ పనిముట్లకుపసుపు.. కుంకములతో అలంకరించి పూజలు చేశారు.



# సిఎం చేతుల మీదుగా 362 కోట్ల

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు సీఎం ప్రారంభిస్తారు

### సీఎం పర్యటనపై పత్రిక సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గంలో 362 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనపై మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లిలో జెఎన్టియు కళాశాల భవన నిర్మాణానికి, మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ కు శంకుస్థాపనలు, నూతన మార్కెట్ యార్డు, కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరణ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 18న ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతుందని అన్నారు. సీఎం పర్యటనలో డిప్యూటీ సీఎం, ఇంచార్జీ మంత్రి శ్రీహరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహాతో పాటు తాను పాల్గొంటారని తెలిపారు. 362 కోట్ల రూపాయల విలువ గల అభివృద్ధి పనులకు పాలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక కార్పోరేషన్, 6 మున్సిపాలిటీలకు సంబంధించిన రాబోయే మున్సిపల్ ఎన్నికల కోసం ముఖ్య కార్యకర్తలతో సీఎం సమావేశం నిర్వహిస్తారని, డివిజన్లు మున్సిపల్ వార్డులకు సంబంధించి ముఖ్యమైన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ వారి కష్టాలు తొలగించే విధంగా ప్రత్యక్షంగా ప్రజల పక్షాన నిలబడి వారికి మంచి జరిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంతో పాటు ఉమ్మడి జిల్లాల వారీగా పరిస్థితులను ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికల కోసం తాము పని చేయమని, ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల కోసం ప్రారంభించలేదని, అర్హులైన లబ్ధిదారులు అందరికీ అందిస్తామని అన్నారు. బొమ్మలు చూపే ప్రభుత్వం కాదని, ప్రజాప్రభుత్వం అని, తక్కువ మాట్లాడి ఎక్కువ పనిచేసే ప్రభుత్వం అని, కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల కార్యక్రమానికి కూడా ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు. మేడారంలో జనవరి 28 నుంచి జనవరి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని, ప్రతి రెండు సంవత్సరాలకు జాతర జరగడం సర్వసాధారణం అని, ఈ సారి జరిగే జాతరకు ప్రత్యేకత ఉందని, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అక్కడ కాకతీయుల రాతి కట్టడాల తరహాలో సుందరీకరణ, శాశ్వత రాతి కట్టడాలను అద్భుతంగా నిర్మించామని అన్నారు. పూజారుల సూచనల ప్రకారం జనవరి 19న మేడారం అభివృద్ధి పనులు ప్రారంభిస్తారని, జనవరి 18న సాయంత్రం మేడారంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. కుంభమేళా తరహాలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం - 17 - జనవరి - 2026

## వైభవంగా గోదా రంగానాధుల కళ్యాణం



వైరా నేటి శుభోదయ: వైరా మండలం ,గొల్లపూడి గ్రామ పొలిమేరల్లోని పురాతన స్వయంభూ నృసింహ క్షేత్రం "పులిగుట్ట" పై ధనుర్మాస ముగింపు సందర్భం గా గోదా రంగాణాధుల కళ్యాణోత్సవం పాంచారత్రాగమ పండితులు "శేషభట్టారఘునాదాచార్యులు" ఆలయ ప్రధానాచార్యులు, గట్టు రావికుమారా చార్యులు ల ఆద్వర్యం లో ఘనం గా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవా న్నితిలకించడానికి గొల్లపూడి, పాలడుగు, సీతానగరం,రాపల్లి, గన్నవరం, ఖానాపురశీ, కొండకోడిమ, రెబ్బవరం,అష్ఠ గుర్తి, గొల్లెనపాడు గ్రామాల నుండి అధిక సంఖ్య లో భక్తులు హాజరై కళ్యాణోత్సవం ను తిలకించారు.గొల్ల పూడి గ్రామ సర్పంచ్ మే డూరి రామారావు, ఆలయ మేనేజర్ ప్రసాద్,గుమాస్తా శ్రీనివాసరావు, అభయాంజనేయ దేవాలయ ఛైర్మెన్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు,,భజన మండలి బాధ్యులు మిడి దిడ్డి



వెంకటేశ్వర్లు,తబలా(పొరళ్ళ) కృష్ణ,సూర్యం, మిట్టపల్లి వాణి,స్వాతి, గ్రామ పెద్దలు గూడపాటి శ్రీనివాసరావు,షేక్ సైదా, మిట్టపల్లి సతీష్,పెండ్యాల కోటేశ్వరరావు,రంగా శ్రీను,గంగారపు మోహన్ రావు,మిట్టపల్లి రాంబాబు,మిడిదిడ్డి రాంబాబు లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం

### ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### మంథని సీఐ రాజు,ముత్తారం ఎస్సై రవికుమార్



ముత్తారం:నేటి శుభోదయ-16: ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో,ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని మంథని సీఐ రాజు,ముత్తారం ఎస్సై రవికుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అరివ్-అలైవ్ లక్ష్యంగా ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత కు సంబంధించి హెల్మెట్ వినియోగం,సీట్ బెల్ట్ ధరించడం,డ్రంక్ అండ్ డ్రైవ్,వేగనియంత్రణ,ట్రాఫిక్ నిబంధనలు వంటి విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు,మండల పరిషత్ ఉద్యోగులు,ప్రాథమిక వైద్యశాల ఉద్యోగులు,బ్యాంకు ఉద్యోగులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా పని చేద్దాం... ఆర్మూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురేద్దాం

### ఆర్మూర్ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్,బిఆర్ఎస్ దే

### ప్రజల వద్దకు వెళ్ళి ఓట్లు అడిగే అర్హత ఒక్క బిఆర్ఎస్ పార్టీకే ఉంది.

### బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని13వ వార్డులో జనతా గ్యారెజ్ - క్రైమ్ నెం 9 కార్యక్రమంలో భాగంగా 158 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.తమ 'జనతా గ్యారేజ్ణ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన ఇళ్ల పరిస్థితిని స్వయంగా చూసి,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని హంగులతో సిద్ధం చేసిన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు.అర్హులైన పేదలకు వెంటనే వీటిని కేటాయించాలని,లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం పట్టణ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన,రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించి, వార్డులవారీగాపార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు.ఈపర్యటనలోభాగంగాపలువురు ఆత్మీయుల కుటుంబాలను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్,సీనియర్ నాయకులు పోల సుధాకర్,సుంకరి రవి,మాజీ కోఆప్షన్ సభ్యులు అజీమ్,మైనారిటీ,యువజన నాయకుడు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



## పాత కార్మిక చట్టాలను, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి..

### రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : పేద మధ్యతరగతి ప్రజల ఉపాధిని కొల్లగొట్టి దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారి శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను రూపొందిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర నాయకులు వి.తుకారం నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను మానకపోతే ఉద్యమాలు ఉధృతం అవుతాయని కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం కు ముడి మార్టిన్ అధ్యక్షత వహిం చారు. వి తుకారాం నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి శ్రామికుల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యుత్తు విత్తన చట్టాల పేరుతో ప్రైవేటు కంపెనీలకు దాసోహం అయిందని ఈ క్రమంలో రైతులకు తీవ్రమైన హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి ఆచరణలో విదేశీ పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెడుతూ నియంతృత్వ విధానాలకు చట్టాలకు పాల్పడుతున్నదని ఈ విధానాలను మానుకోకపోతే బిజెపి మోడీ ప్రభుత్వం తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని నూతన విత్తన చట్టాన్ని సవరించాలని కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ రాష్ట్రనాయకులు వి తుకారం నాయక్, ముడి మార్టిన్ వామపక్ష నాయకులు సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, కె విఠల్, ఎస్ కుమార్, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



ఆదిలాబాద్ జనవరి 16, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: రైతు అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం భోరజ్ మండలం హాతిగట్ గ్రామంలోని చనాక-కోరాట పంప్ హౌస్ హౌస్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి లతో కలిసి బటన్ నొక్కి ప్రారంభించి, లోయర్ పెన్ గంగ ప్రాజెక్టు ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, రైతు అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆదిలాబాద్ అడవుల జిల్లా వర్షాధార వ్యవసాయ సాగు చేస్తుందని, ప్రజల త్రాగునీరు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ప్రజల సుదీర్ఘ స్వప్నం పెన్ గంగ ప్రాజెక్టును సాకారం చేసిందని తెలిపారు. ప్రభుత్వం 1 వేయి 891 కోట్ల రూపాయల వ్యయంతో పరిపాలన అనుమతులు మంజూరు చేయగా 5.12 టి.ఎం.సి. లా నీటిని వినియోగించుకునే విధంగా చనాక కొరాటా బ్యారేజీతో పాటు పెన్ గంగ ప్రాజెక్టు రూపకల్పన చేయబడిందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ రూరల్, బీంపూర్, జైనథ్, బేల మండలాలలోని 89 గ్రామాలలో 51 వేల ఎకరాలకు సాగునీరు, ఈ ప్రాంతాల ప్రజలకు త్రాగునీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఆయకట్టుకు నీటిని అందించేందుకు డి14 నుండి డి19



గల ఉప కాలువల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రాజెక్టులు భాగంగా నీటిని నిల్వ చేసేందుకు పిప్పలకోటి బ్యాలెన్సింగ్ జలాశయం నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. చనాక కొరాట్‌బ్యారేజ్ కు అనుబంధంగా ప్రధాన కాలువ, మోటార్లతో పంపు హౌస్ పనులు కొనసాగుతున్నాయని, తాంసి, భీంపూర్ మండలాలలోని 15 గ్రామాలలో గల 13 వేల 500 ఎకరాల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు 368 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లోయర్ పెన్ గంగ ప్రాజెక్టుకు అనుబంధంగా



ప్రధాన కాలువ 47 కి.మీ. నుండి 89.90 వరకు, డిస్ట్రిబ్యూటరీ కాలువలు డి14 నుండి డి26 వరకు, పిప్పల్ కోటి నిల్వ జలాశయం నిర్మాణం ద్వారా తాంసి, బీంపూర్, ఆదిలాబాద్, జైనథ్, బేల మండలాలలో గల 75 గ్రామాలలో 51 వేల నూతన ఆయకట్టును వృద్ధిలోకి తీసుకురావడం కొరకు 1 వేయి 227 కోటి రూపాయలు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులకు గాను 3 వేల 313 ఎకరాల భూ సేకరణ అవసరం ఉండగా ఇప్పటివరకు 1 వేయి 545 ఎకరాల భూమి సేకరించి 117 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. ప్రధాన కాలువ నిర్మాణంలో భాగంగా 138 కట్టడాలు చేపట్టడం జరిగిందని, సాత్నాల నదిపై 1.675 కిలోమీటర్ల మేర నిర్మించిన ప్రీకాస్ట్ పోస్ట్ టెన్షన్డ్ వయాడక్ట్ కొరకు 259.81 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉపకాలవల నిర్మాణం చేపట్టి నూతన ఆయకట్టు విస్తీర్ణాన్ని పెంపొందించడంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాల ద్వారా





రాష్ట్రంలో వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అంతకుముందు హెలిప్యాడ్‌కు వద్ద జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్, బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పంపు హౌస్ వద్ద పోలీసు గౌరవ వందనం స్వీకరించి, ఫోటో స్టాల్ ను సందర్శించారు. నీటి విడుదలకు సంబంధించిన వివరాలను కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలియజేశారు. తదుపరి నాగోబా ఆలయ కమిటి సభ్యులు జాతరకు రావాలని ముఖ్యమంత్రి, మంత్రులను కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించి నాగోబా ప్రతిమ గల మెమొంటో ను కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీఓ స్రవంతి, ఎమ్మెల్సీ దండే విఠల్, జిసిసి చైర్మన్ తిరుపతి, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, నీటిపారుదల శాఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## చెరుకులోని తీయదనం..పాలలోని తెల్లదనం..గాలిపటంలోని రంగుల అందం..మీ జీవితాల్లో ఆనందం నింపాలని ఎస్.వెంకటేష్



రాజేంద్ర నగర్,జనవరి 16(నేటి శుభోదయ):చెరుకులోని తీయదనం..పాలలోని తెల్లదనం.. గాలిపటంలోని రంగుల అందం..మీ జీవితాల్లో ఆనందం నింపాలని ఎస్.వెంకటేష్ మైలార్దేవ్పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవ్ పల్లి డివిజన్ లో అనుచరులతో సంక్రాంతి సంబరాల్లో పాల్గొని గాలిపటాలు ఎగరేసిన డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఈ సందర్భంగా వెంకటేష్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సందేశము...తెలుగింటి ఆహార విహారాలు తెలుగు వారి శౌర్య ప్రతాపాలు తెలుగు ప్రాంతాల కళా వైదుష్యాలౌతెలుగు వీరుల కదన జ్వాలలు..నుడికారాల మధుర్యాలు,సకల కళల పూర్ణ శశిధరహాసాలు సంక్రాంతి నాడే పరవళ్లు తొక్కుతాయి.విలక్షణ రుచులతో,సలక్షణ జీవన గతులతో,సుభిక్షంగా,సమైక్యంగా మన సమాజం సదా సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అని వెంకటేష్ తెలిపారు.అదేవిధముగా తెలుగు లోగిళ్ళ పెద్ద పండుగ సంక్రాంతి అని తెలియజేస్తూ మన పెద్దలను గౌరవించుకోవటంతో పాటు,కాలం చేసిన పెద్దలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిని ముందు తరాలకు పంచటమే సంక్రాంతి పండుగలోని అంతరార్థం.పెద్దలు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ,ఆదర్శనీయ జీవనవిధానంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వెంకటేష్ ఆకాంక్షించారు.మిత్రసరచర్ల అందరు కలిసి ఒకరికొకరు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు..

### రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



మంచిర్యాల జనవరి 16, నేటి శుభోదయ బ్యూరో: పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ. జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్ ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాలి. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగింది. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారు" అని సీఎం అన్నారు.



## మేడారానికి పోటెత్తిన భక్తులు



మేడారం, నేటి శుభోదయ ::: మేడారం మహాజాతర మరో 12 రోజులు ఉండగానే శుక్రవారం మేడారం జాతరను తలపించే విధంగా భక్తులు తరలివచ్చారు. గురువారం సాయంకాలమే వేలాదిమంది భక్తులు మేడారం చేరుకోగా శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండే తండోపతండాలుగా భక్తులు వివిధ రకాల వాహనాల పై ఆర్టీసీ బస్సుల ద్వారా మేడారం చేరుకున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద భక్త జనం ట్రాఫిక్ జాం ఏర్పడింది. మేడారం చేరుకున్న భక్త జనం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల దర్శనం కోసం బారులు తీరారు. చిన్నా, పెద్దా, ముసలి, ముతకా అన్న తేడా లేకుండా భక్తులు దర్శనాల కోసం పోటీ పడ్డారు. ఈ క్రమంలో భక్తులను కట్టడి చేయడానికి పోలీసులు నానా యాతన పడ్డారు. కాగా అమ్మవారి గద్దెల ప్రాంతంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులకు భక్తుల తాకిడి పెరిగిపోవడంతో ఆటంకం కలిగింది. లక్షలాది మంది భక్తులు ఒకేసారి రావడంతో పనులను నిలిపివేశారు. రానున్న రోజుల్లో భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.



## వెల్జాల్ లో ఘనంగా ముగిసిన క్రికెట్ పండగ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్



జనవరి 16 తలకొండపల్లి :నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో వెల్జాల్ ప్రీమియర్ లీగ్12వ సీజన్ ఆర్గనైజర్ శివ ఫ్రెండ్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ సిఎస్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,వెంకటేష్ మరియు వెల్జాల్ ప్రీమియర్ లీగ్12వ సీజన్ క్రికెట్ కు సహకరించిన దాతలతో విన్నర్ గా వెల్జాల్ రాయల్ టీం, రన్నర్ గా వెల్జాల్ చాలంజర్స్ టీం క్రీడాకారులకు కప్పుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు రహమాన్,గ్రామ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కూన రవికుమార్,ఈనాడు రిపోర్టర్ విష్ణు వర్ధన్,ప్రకాష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, పోల గోపాల కృష్ణ,వార్డు సభ్యులు శ్రీరామ్,శేఖర్,శ్రీశైలం,దుబ్బ ఎల్లమ్మ, గణేష్,మాజీ ఉప సర్పంచ్,సీనియర్ క్రీడాకారులు అవినాష్ గౌడ్, స్వామి, అబ్బాస్,ఖయ్యూం,శ్రీకాంత్, సుధాకర్, రమేష్,ప్రసాద్ గౌడ్,వివిధ పార్టీల నాయకులు , సీనియర్ క్రీడాకారులు,యువకులుతదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్య పరిధిలో ఉండాలి



నేటి శుభోదయ వికారాబాద్ 16 జనవరి : వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్య పరిధిలో ఉండాలని, వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు స్పష్టం చేశారు. గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాంఛనీయమని, వాటిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని తెలిపారు. అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పూర్తిగా స్వేచ్ఛ ఉంటుందని, అభిప్రాయాల వ్యక్తీకరణకు ఎలాంటి ఆంక్షలు ఉండవని అన్నారు. ఇతర పార్టీల్లో కనిపించని ప్రజాస్వామ్య విలువలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని పేర్కొన్నారు. పార్టీలో ఏవైనా అంతర్గత సమస్యలు ఉన్నా వాటిని పార్టీ వేదికలలోనే చర్చించి పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. బాహ్యంగా విమర్శలు చేయడం లేదా వ్యక్తిగత ఆరోపణలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## సంక్రాంతి సందర్భంగా స్పెషల్ పతంగుల

# పండుగ లో పాల్గొన్న ప్రముఖులు..





శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ సంక్రాంతి పండుగ సందర్భంగా యువత ప్రధానంగాఉత్సాహంతో జరుపుకునే పతంగుల ఎగురవేసి ఆనందంగా జరుపుకున్నారు. స్నేహితులంతా ఒక్క చోట చేరి ఒకరి కొకరు సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, బాలూ మహేందర్, దోర్నాల రవికుమార్, కొండా అశోక్ గౌడ్, శివముదిరాజ్, వేణు,ప్రవీణ్, నరసింహ, చందు ముదిరాజ్, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ కాలనీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





కాటేదాన్ నేటి శుభోదయ: మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంప్రదాయ పద్ధతిలో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు కాలనీవాసుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వీడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ పాల్గొని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే యూత్ అధ్యక్షుడు కోట పవన్‌తో పాటు మామిడి శెట్టి శ్రీనివాస్, ఉడుత సురేష్, గుత్తి మలేష్,చింటూ రెడ్డి, గంజి ధనంజయ్, బాత్కు విజయ్, మొగిలి రాజు,లలిప్, భారత్, పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్



ఖమ్మం , నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని వారి కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం తో, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా రైతన్నలు సంక్రాంతి పండుగ తో సహా ప్రతి ఒక్క ఉత్సవాలను ఆనందంతో గడుపుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి తెలిపారు.





అంతకు ముందు మల్లి బాబు యాదవ్ దంపతులు పండితాపురం గ్రామంలో ని స్వగృహంలో అభిమానులు కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ సంబరాలు, గంగిరెద్దు ఆటలు జరుపుకున్నారు. రైతులకు సాంప్రదాయకరమైన ఈ సంక్రాంతి పండుగను పాడిపంటలతో, కుటుంబంతో, గంగిరెద్దుల ఆటలతో హరిదాసుల సంకీర్తనలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండుగ నుండి సూర్యుడు మకర రాశిలోకి, ఉత్తరాయణం నుండి దక్షిణాయనమునకు ప్రవేశించే సందర్భమున జరిగే సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషం ఉండాలని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ద్వారా డబ్బులు ఎకౌంట్లోకి జమ జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీలకు కొత్తగా పథకాలు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల అన్నపూర్ణ మేకల మహేష్ బాబు, లీలా, కవిత మేకల లక్ష్మీనారాయణ ఎస్ కే రబ్బానీ పాషా, దేరంగుల తిరపయ్య, రాధాకృష్ణ, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో అత్యవసర సమావేశము




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి16 నేటి శుభోదయ: శుక్రవారం టిఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన...టీఎన్జీవో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఆకస్మికంగా అకాల మరణం పొందిన టీఎన్జీవో మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవ రావు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి,సంజీవ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ..ఆ కుటుంబానికి టీఎన్జీవో సంఘం అండగా ఉంటుందని తెలియజేస్తూ,వారి సేవలను కొనియాడారు.అనంతరం సుమన్ మాట్లాడుతూ... 20.1.2026 మంగళవారం మ.3 గం.లకు టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో టీఎన్జీవో డైరీ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నమనీ సగర్వంగా తెలియజేస్తూ.... ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేని ఇతర రాష్ట్ర నాయకులు విచ్చేయుచున్నందున,అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు,అన్ని శాఖల ఉద్యోగ మిత్రులు,మహిళా ఉద్యోగ సోదరీమణులు,కాంట్రాక్ట్- ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,వర్కార్జ్ ఉద్యోగులు,డిఆర్డిఏ,ఐసిడిఎస్ ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఇట్టి సమావేశానికి వీరితోపాటు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి,టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్,టిఎన్జీవో అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు,క్లాస్ ఫోర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు హాజరైనారు.

# అపర భగీరథుడు ‘తుమ్మల’ రైతుల్లో కొత్త వెలుగులు

## మంత్రి కృషితో పామాయిల్ సాగులో సరికొత్త చరిత్ర

## ఎకరాకు లక్షన్నర ఆదాయం

## రైతులకు ‘రాజభోగం’



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దమ్మపేట మండలం, నేడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దూరదృష్టితో పామాయిల్ సాగుకు




కేరాఫ్ అడ్రస్‌గా మారింది. శుక్రవారం తన నాగుపల్లి గ్రామంలో పర్యటించిన మంత్రి, సామాన్య రైతు బిడ్డలా మిత్రులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతులు సాధిస్తున్న అద్భుత ప్రగతిని చూసి ఆయన పులకించిపోయారు.

### రైతే రాజు అది తుమ్మల మార్క్

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో పామాయిల్ రైతులకు నేడు కనకవర్షం కురుస్తోంది. పామాయిల్ సాగును ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లిన ఆయన, రైతులకు మేలైన మొక్కలు, సబ్సిడీలు అందేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. దీని ఫలితంగా నేడు రైతులకు ఎకరాకు సుమారు రూ. 1,30,000 నుంచి రూ. 1,50,000 వరకు నికర ఆదాయం లభిస్తోంది. ఒక జిల్లా కలెక్టర్ జీతం కంటే మన రైతుల సంపాదన ఎక్కువగా ఉండాలన్నదే నా ఆశయం అని ఆయన ఈ భేటీలో పేర్కొన్నారు.?ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినా, తన మూలాలను మర్చిపోని మంత్రి నాగుపల్లిలో తన చిన్ననాటి స్నేహితులతో కలిసి గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరువేసు కుంటూనే, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి మా కోసం చేసిన కృషి వెలకట్టలేనిది అని ఆయన అందించిన ప్రోత్సాహం వల్లే నేడు మా పిల్లల భవిష్యత్తుకు భరోసా దొరికింది అని నాగుపల్లి గ్రామస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### మిత్రుల మాటలకు మంత్రి మురిపెం

ముఖ్యంగా ఈ ఆత్మీయ సంభాషణలో ఒక ఆసక్తికర విషయం చర్చకు వచ్చింది. మంత్రి పాత మిత్రులు మాట్లాడుతూ తమ ప్రాంతంలో పామాయిల్ తోటను ఎకరాకు రూ. 1,30,000 చొప్పున



కౌలుకు ఇచ్చామని, ఆ లెక్కన ఒక రైతు తన 15 ఎకరాలకు సంవత్సరానికి ఏకంగా 19 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చిందని వివరించారు. రైతులకు ఈ స్థాయిలో భారీ లాభాలు రావడం చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతో పులకించిపోయారు. పండుగ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

# యువత క్రీడల్లో ముందుకెళ్తే సమాజం బలపడుతుంది

## కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నంటి మధుసూదన్ రెడ్డి,

## గ్రామీణ క్రీడలకు నాయకులకు గట్టి పిలుపు,

## మక్తగూడా సర్పంచ్ బోకుల శ్రీరాములు,

## యువతను ఆటల వైపు నడిపితే ఆరోగ్యం ఐక్యత అభివృద్ధి సాధ్యం,

## ఉపసర్పంచ్ ఎల్లని రాములు గౌడ్ మీసాల ఆరోగ్యం,

## టీం ఆర్గనైజర్ పెండ్లి మడుగు అరవింద్ గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 16: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో కీర్తిశేషులు పెండ్లిమడుగు రాములు గౌడ్ జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్నా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూరు మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో ముందుకు నడిపితే సమాజం అన్ని రంగాల్లో బలపడుతుందని ప్రజాప్రతినిధులు స్పష్టంగా పేర్కొన్నారు క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను అలవర్చుతాయని వారు అన్నారు యువత క్రీడల్లో ముందుకెళ్తే సమాజం బలపడుతుంది ఆటల మైదానం నుంచే క్రమశిక్షణ ఐక్యత సేవాభావం పుడతాయి అని పేర్కొన్నారు క్రీడలతో యువతకు సరైన దిశ నేటి యువతను మత్తు పదార్థాలు చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచాలంటే క్రీడలే ఉత్తమ మార్గమని నాయకులు అభిప్రాయపడ్డారు క్రికెట్, కబడ్డీ వాలీబాల్, ఖో--ఖో వంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు గ్రామ స్థాయిలో క్రీడా మైదానాలు అవసరమైన పరికరాలు శిక్షణ సదుపాయాలు కల్పిస్తే అనేక మంది యువకులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందని తెలిపారు ప్రతిభకు అవకాశాలు కల్పించాలి ప్రతిభ ఉన్న యువకులకు సరైన అవకాశాలు ఇవ్వడం ప్రభుత్వాలు ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు క్రీడలకు చేయూత అంటే భవిష్యత్ తరానికి పెట్టుబడి పెట్టినట్లే అని వారు అన్నారు గ్రామ గర్వంగా యువ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు మాట్లాడుతూ గ్రామ పెద్దలు నాయకులు అందిస్తున్న ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటామని తెలిపారు, మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు మల్లాపురం సర్పంచ్ చిట్టెడు నరసింహారెడ్డి మల్లాపురం తండా సర్పంచ్ మీనాక్షి



దశరథ మక్తగూడెం మాజీ సర్పంచ్ రాజు మోహన్ నాయక్ గోకుల రాజు గూడూర్ ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం ,పెండ్లిమడుగు రాజ్ గౌడ్, పెండ్లి మడుగు లింగం గౌడ్ గుండు శివరాజ్ మైలారం పద్మారావు మైలారం ప్రేమ్ కుమార్ మక్తగూడ,ఉప సర్పంచ్ ఎల్లని రాములు గౌడ్ మక్త గూడ గ్రామ పెద్దలు మల్లాపూర్ గ్రామ ప్రజలకు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# గంధోత్సవం..ఘన మహోత్సవం ..

## జహంగీర్ పీర్ దర్గాలో భారీ ఎత్తున గంధోత్సవ వేడుకలు..

## హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని

## భారీ ఎత్తున హాజరైన భక్తజనం..

## మతసామరస్యతను ఆవిష్కరించిన వేడుక..

## దర్గా అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి: ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 16: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోనీ మతసామరస్యతను కళ్ళకు కడుతూ.. ఐక్యతకు హారతి పడుతూ.. మతాలకు అతీతంగా తరలివచ్చిన సకల జనుల సమ్మేళనం మధ్య గంధోత్సవం ఒక ఘన మహోత్సవంలో జరిగింది.. కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గాలో గురువారం ఈ దృశ్యం ఆవిష్కరించబడింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ తదితర ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పవిత్రమైన ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని పూర్తి



చేశారు. ఈ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గంధోత్సవ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం దర్గాలో వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పండితులు ఆయనకు, ఆయనతోపాటు కార్యక్రమానికి వచ్చిన నాయకులకు ఆశీస్సులు అందించారు. అనంతరం భారీ ఎత్తున భక్తి జనం దర్గాను సందర్శించి బాబా దర్శనం చేసుకున్నారు.

### దర్గా అభివృద్ధికి కృషి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పవిత్రమైన జహంగీర్ పేరు దర్గా అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దర్గాలో పూజా కార్యక్రమాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహాత్ముడి మార్గంలో మతాలకు అతీతంగా అత్యంత పవిత్రంగా పూజా కార్యక్రమాలు నిర్వహించే ఒక చక్కని స్థలం దర్గా అని అభినందించారు. ఇక్కడ పవిత్ర గంధోత్సవాలు జరగడం అభినందనీయమని పేర్కొన్నారు. దుర్గా పవిత్రత గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దర్గా అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. తర్వాత కాలంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో తమకు తెలియదు కానీ భవిష్యత్తులో మాత్రం దర్గాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం పది నుంచి 15 కోట్లు వరకు మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఒక అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి ఈ నిధులను సద్వినియోగం చేసి అంచలంచలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇక్కడికి వచ్చి భక్తుల కోసం అన్ని సదుపాయాలను కల్పిస్తామని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో నమ్మేవారికి బాబా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఇలాగే మతాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి జరుగాను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక్కడి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## పారుపల్లి గ్రామంలో బహుమతుల ప్రదానోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 16 ( నేటి శుభోదయ)పారుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా దాత ల సహకారంతో క్రీడల దాతలు మస్కపురం సంతోష్ మరియు నల్లబోలు విజయ్ కుమార్ గల్లీ క్రికెట్,కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ నిర్వహించినటువంటి క్రీడల్లో గెలుపొందినటువంటి టీమ్ లకు బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా గౌరవనీయులు ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ శ్రీమతి దయ్యాల మాధవి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గారు,మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు మాజీ ఎంపిటిసి కాలే మల్లేశం,వార్డ్ మెంబర్లు టీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య బిజ్జాల సోమరాజు లగ్గాని సోమేశ్ బయ్యని నవీన్ దయ్యాల మహేష్ ఆర్గనైజర్లు సతీష్ తిరుపతి రెడ్డి నరేష్ సోమరాజు సాయిబాబా మరియు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఖమ్మంలో సిపిఐ శతాబ్ది బహిరంగ సభను జయప్రదం చేయాలి

**- కాసర్ల నాగరాజు**



నేరేడ్‌మెట్, జనవరి 16: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్ల పండుగలను ఖమ్మం వేదికగా ఘనంగా నిర్వహించనున్నట్లు, ఈ సందర్భంగా జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల తొలి రోజున జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాతో పాటు పలువురు జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలతో పాటు 45 దేశాల నుంచి కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. తదుపరి రోజుల్లో అన్ని వామపక్ష పార్టీలతో కలిసి ఐక్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలు కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు దోహదపడతాయని, వామపక్ష శక్తులు ఏకమైతే అధికారాన్ని సాధించడం అసాధ్యం కాదని కాసర్ల నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకికవాద శక్తులన్నీ అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్ష ఐక్యత అవసరమని, ఈ శతాబ్ది ఉత్సవాలు కొత్త దిశను చూపుతాయని తెలిపారు.

## చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి బి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు యండి అన్వార్ ఖాన్

### కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 16: కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు నచ్చి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యండి అన్వార్ ఖాన్, యండి నూర్ బాయ్ టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్,పల్లగుల్ల అశోక్ యాదవ్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగ యండి అన్వార్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజాధరణ పొందుతూ సుస్థిర అభివృద్ధికై పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బంగారు తెలంగాణ దిశగా అడుగులేస్తున్న చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరగు రామ కృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, ఈగ రవీందర్ రెడ్డి,యాలాల జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, హన్మంత్ యాదవ్, బేగరి రాజు, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి చారి,బండారి చెంద్ర రెడ్డి, యండి మహీబ్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీజేపీ సంబరాలు



నేటి శుభోదయ వికారాబాద్ 16 జనవరి : మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా వికారాబాద్ పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పటాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ పార్టీ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ అధ్యక్షురాలు శిరీష గారు, వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి గారు, డీఆర్‌యూసీసీ మెంబర్ నరోత్తం రెడ్డి గారు, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి బస్సు శ్రీకాంత్ గారు, సీనియర్ నాయకులు రాచ శ్రీనివాస్ రెడ్డి గారు, బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు నర్సింలు గారు, పందు గారు, వికారాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ గారు, వెంకట్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ విజయం దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.

## కారులో అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న మార్టూరు పోలీసులు కేసు వివరాలు వెల్లడించిన బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 16: ఇద్దరు నిందితులు అరెస్ట్ అక్రమంగా తరలిస్తున్న గంజాయిని సీజ్ చేసి, మొబైల్ లో అరెస్టు చేసిన మార్టూరు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపిఎస్ కేసు వివరాలను వెల్లడించిన బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు సి ఆర్. నెంబర్:09/2026 U/S 20(b)(ii)(c) r/w 8(c)ఎన్ డి పి ఎస్ ఏ సిటీ-1985 మార్టూరు పిఎస్ . అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న నిందితులను బాపట్ల జిల్లా మార్టూరు పోలీసులు చకచక్యంగా అరెస్టు చేసి, అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని సీజ్ చేశారు. దానికి సంబంధించిన వివరాలను బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు మార్టూరు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

### ముద్దాయిల వివరాలు:

1) బి.అబ్దుల్ అజీజ్ ఎస్/ఓ సూఫీ, వయస్సు 37 సం.లు, ముస్లిం కులం, మండేకోలు, దక్షిణ బజార్, కర్ణాటక. ప్రస్తుతం బి టి ఎం లే-అవుట్, బెంగుళూరు సిటీ. 2) షేక్ , సైడ్ ఫర్జానా బేగం , హుస్నారా డి/ఓ మహబూబ్ షరీఫ్, వయస్సు 42 సంలు, ముస్లిం కులం, న్యూ కాలనీ చిత్తూరు జిల్లా. ఆర్/ఓ అరవింద్ కాలనీ, నారాయణ కాలేజి, నెల్లూరు టౌన్.

### కేసు వివరాలు:

మొదటి ముద్దాయి అబ్దుల్ అజీజ్ బెంగుళూరు సిటీలో టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతని తమ్ముడు మహమ్మద్ రఫీక్ పేరున సెకండ్ హ్యాండ్‌లో కొనుగోలు చేసిన మారుతి స్విఫ్ట్ డిజైర్ తెలుపు రంగు కారును టాక్సీగా తిప్పుతూ, బెంగుళూరు సిటీలో తనకు పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తి ద్వారా అరకు సమీపంలోని ఒడిశా బోర్డర్‌లోని కొండ ప్రాంతంలో గంజాయి విక్రయించే వ్యక్తి ఫోన్ నంబర్ సేకరించి అతనితో పరిచయం ఏర్పరచుకున్నాడు. అనంతరం అతని వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి అక్రమంగా బెంగుళూరు సిటీకి తరలించి అక్కడ వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. గతంలో కూడా సుమారు 6 నెలల క్రితం వీరిద్దరూ కలిసి కారులో బెంగుళూరు నుండి అరకు వెళ్లి గంజాయి కొంత మొత్తంలో తీసుకువచ్చి విక్రయించినట్లు సమాచారం లభించింది. తేది:13.01.2026 న రాత్రి మొదట ముద్దాయి తన కారులో బెంగుళూరు నుండి నెల్లూరు వచ్చి, అక్కడ రాత్రి సుమారు 8.30 గంటలకు రెండవ ముద్దాయి ను బైపాస్ రోడ్డులో కారు ఎక్కించుకొని, వారిద్దరూ తేది:14.01.2026 న ఉదయం అరకు వెళ్లారు. అక్కడ గంజాయి విక్రయించే వ్యక్తిని ఫోన్ ద్వారా సంప్రదించి కలుసుకొని, అతని వద్ద నుండి సుమారు 2 కిలోల చొప్పున ఉన్న 25 గంజాయి ప్యాకెట్లు, మొత్తం 50 కిలోల బరువుగల గంజాయిని రూ.1,15,000/-లకు కొనుగోలు చేశారు. ఈ గంజాయిని కారువెనుక డిక్కీ సీటు క్రింద ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రదేశంలో దాచిపెట్టి, ఎవరికీ అనుమానం రాకుండా భార్యాభర్తలుగా బయటకు కనిపించే విధంగా ప్రయాణిస్తూ, మొదటి ముద్దాయి కారు నడుపుతుండగా అతని పక్కన సీటులో షేక్ ఏ సైడ్ ఫర్జానా బేగం కూర్చొని, తేది:15.01.2026 న ఉదయం 7.00 గంటలకు అరకు నుండి బెంగుళూరు వైపు బయలుదేరారు. జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, మార్టూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావుకు అందిన సమాచారం ఆధారంగా, ఆయన సిబ్బందితో కలిసి బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా, KA 01 AF 2743 నంబరు గల మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న 50 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా, వారి వద్ద నుండి 50 కిలోల బరువుగల 25 గంజాయి ప్యాకెట్లు, 3 సెల్ ఫోన్లు, రూ.2,700/- నగదు మరియు నేరానికి ఉపయోగించిన కారును మార్టూరు ఇన్స్పెక్టర్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం తేది:15.01.2026 న రాత్రి 10.00 గంటలకు బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వారిద్దరిని అరెస్టు చేశారు. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించి ముద్దాయిలను అత్యంత చాకచక్యంగా పట్టుకోవడంలో, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మార్టూరు ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు, ఎస్సై షేక్ సైదా, ఏఎస్సై మహబూబ్ బాషా, హెచ్‌సీలు కోటేశ్వరరావు, సాయిరాం, కానిస్టేబుళ్లు రమేష్, విజయ్, అనితలను, ఈగల్ టీం సిబ్బందిని బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ మరియు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు.

## మూడు తరాల ముచ్చట్లు మురిసిపోయేలా

**వీనుల విందుగా కనుల పండుగగా ఐనాల వారసుల సందడి**

**స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న తాత ముత్తాతల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.**

**ఆత్మగౌరవ ఉద్యమాలకు పునాదులేసిన తమ పూర్వీకుల స్మరణతో మారుమ్రోగిన గురవయ్య ప్రాంగణం.**

**మరుగున పడ్డ ఐనాల వెంకయ్య చరిత్రను వెలికి తీసే దిశగా సాగిన సమ్మేళనం.**

**నేటి తరానికి స్ఫూర్తిని నింపిన నాటితరం చారిత్రక సంగతులు.**

**తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరులైన అయినల వారి చరిత్రను వెలికి తీయాలి ప్రముఖ సామాజిక రాజకీయవేత్త అయినాల పరశురాములు.**



నేటి శుభోదయ: తెలంగాణ సాయుధ పోరాటంలో దొరల దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన ఐనాల వంశీకుల చరిత్రను అక్షర వర్గం చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ సామాజిక రాజకీయవేత్త ఐనాల పరశురాములు.అన్నారు రజాకార్ల పాలనలో మాదిగల వ్యక్తి కి వ్యతిరేకంగా పోరాడిన అయినాల వెంకయ్య ,పకీరు, చెట్టయ్యల త్యాగాలు నేటి తరాలకు ఆదర్శమన్నారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని కనకగిరి సిరిపురంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన అయినాల వంశీకుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వారి వంశీకుల గురించి మాట్లాడారు. ముందుగా కార్యక్రమంలో ఐదవ తరం పూర్వీకులకు ఘనంగా నివాళులు అర్పించి ప్రదర్శన నిర్వహించారు అనంతరం ఓ ప్రైవేట్ మామిడి తోటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మూడవ తరం వృద్ధులచే నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు తెలంగాణ రజాకార్ల కు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాల్లో అయినాల వంశీకుల త్యాగాలను చరిత్ర కానీ అనేక సంగతులను పెద్దవారి నుండి తెలుసుకున్నారు రాసుకున్న వాడిది రాయించుకున్న వాడిదే చరిత్ర కాకూడదని నిజమైన చరిత్రను వెలికి తీసి భవిష్యత్ తరాలకు వారి త్యాగాలను స్ఫూర్తిని అందించాలని ఈ సందర్భంగా పెద్దలు సింగరేణి పూర్వ ఉద్యోగి అయినాల రాములు దిశా నిర్దేశం చేశారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రాణాలు ప్రాణంగా పెట్టి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన అయినాల వంశీయుల చరిత్ర నేటి తరానికి తెలియకపోవడం విచారకరమని, ఆ లోటును పూర్తిచేసే బాధ్యత నీటి తరంపై ఉందని మరిపెడ వాసి ఐనాల పరుసురాములు సూచించారు.విద్య వైద్య రాజకీయ రంగాల్లో తమ పూర్వీకుల పాత్రను గుర్తు చేసుకుంటూ మరింతగా అన్ని రంగాల్లో దూసుకుపోవాలని నేటి తరానికి ఆనాటి ముచ్చట్లు స్ఫూర్తిని గొలుపేలా అక్షరబంధం చేసి అందించాలని తిరుపూరు వాసి ఐనాల కుసుమ తెలియజేసారుగోదావరి నది పరివాహక ప్రాంతంలో వెలసిందినా అనాల వారి చరిత్రను వెలికి తీసి నాటి స్ఫూర్తిని నేటి తరానికి అందజేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ కొనసాగిన ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అయినాల




వంశీకులు మూడు తరాల వారు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని సమన్వయం చేసిన అయినాల ప్రవీణ్ ,భరత్,రాజీవ్,కేశవరావు, కనకరత్నం,రాములు,విద్యాసాగర్లుఈకార్యక్రమంలోమాట్లాడారు.కార్యక్రమంలోచిన్నపిల్లలుచేసినసందడి,సాంస్కృతికకార్యక్రమాలు, ప్రత్యేకంగారూపొందించినఆటలుమూడుతరాలవారినిఆకట్టుకున్నాయి. ఎన్నో ఊసులతో కొత్త కొత్త పలకరింపులతో, అన్నదమ్ములు, వదినామరదళ్ళుఆడబిడ్డలు,తాతా మనవళ్ళు పాలకరింపులతో ప్రాంగణమంతా నిండింది. బంధాలు అనుబంధాల. ఆవశ్యకతను తెలియ జేస్తూ ఆనందోత్సాహాలమధ్య రోజంతా సాగిన అయినాల వారి సమ్మేళనం అందరికీ ఆదర్శంగా అనేక కొత్త అనుభూతులను మేళవించుకుని కొనసాగింది.

## ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం మానుకోవాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా దూప దీప నీవేదన కార్యవర్గ సమావేశం వి వెంకటాయపాలెం రామాలయంలో జరిగింది . ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నావజ్జల ప్రసాద్ శర్మ, జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవా చార్యులు వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరైన్నారు. ఈ సందర్బంగా దూప దీప నైవేద్య అర్చకుల సంఘం పై పలువురు చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జల ప్రసాద్ శర్మ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. కొందరు అర్చకులు పెద్ద మనుషులుగా ప్రచారం చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయం లో పెత్తనం చేయాలనుకుంటున్నారన్నారు. నిరంతరం వారి పబ్బం గడుపుకోవడం కొరకు ధూప దీప నైవేద్య పథకం పై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నదని, ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై, అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం అంతే దురుసుగా ప్రవర్తిస్తుందని హెచ్చరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణలో ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ"శే గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందని, తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకొని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. కరోనా సమయం లో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా సీఎం సహాయా నిధి కి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని, గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్త ను కాపాడటం కొరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందిం చిందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ డి డి ఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం అర్చకులకు ఉన్నదని అన్నారు. డి డి ఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ప్రాచీన ఆలయాల ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతున్న ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పై ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.



## ఇంటర్నేషనల్ వేదిక్ మాథ్స్ ఛాంపియన్ గా విజన్ విద్యార్థి వర్షితా భాయ్



యాడికి జనవరి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: జాతీయ గణిత దినోత్సవం - 2025 సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వేదిక్ మాథ్స్ లెవెల్ వన్ పోటీలలో యాడికి పట్టణానికి చెందిన విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి మరాఠీ వర్షిత భాయ్ అత్యంత తక్కువ సమయంలో తనకిచ్చిన గణిత సమస్యలను కేవలం 3నిముషాల.4 సెకండ్లలో 75 ప్రశ్నలకు సమాధానాలు పూర్తిచేసి ఇంటర్నేషనల్ వేదిక్ మాథ్స్ ఛాంపియన్ గా నిలబడడం జరిగింది.అలాగే అదే లెవెల్లో విజన్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు దాసరి హేమశ్రీ, బిందు శ్రీ,చింత మోక్షిత్ బ్యాచ్ నెంబర్ 1,2,3 స్థానాలను కైవసం చేసుకుని దేశవ్యాప్తంగా యాడికి పట్టణానికి చెందిన విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పేరు ను నిలబెట్టడం జరిగింది.జాతీయ గణత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో వీరికి బహుమతులను ప్రకటించడం అవి కొరియర్ ద్వారా స్కూల్ కి పంపించడం జరిగింది.వాటిని సంక్రాంతి పండుగ సందర్భంగా విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ చేతుల మీదుగా విద్యార్థులకు వారి తల్లి దండ్రుల సమక్షంలో అందించడం జరిగింది. వీరిని తీర్చిదిద్దిన మ్యాథమెటిక్స్ టీచర్ అనిల్ ని మరియు విద్యార్థులని కరెస్పాండెంట్ విశ్వనాథ్ అభినందించడం జరిగింది.



# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అయ్యప్ప, వెంకటేశ్వర స్వామి ప్రసాదాలు అందజేత

## - రేగల్లా సతీష్ రెడ్డి



ఉప్పల్, జనవరి 16:(నేటి శుభోదయ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిను తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, శబరిమల అయ్యప్ప స్వామి ప్రసాదంతో పాటు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగునూరి మహేష్, కొప్పుల కుమార్, సయ్యద్ అజ్జు బాయ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న లక్ష్మారెడ్డికి నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శ్రీ వరసిద్ధి వినాయక ఎంటర్ప్రైజెస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరం ప్రజలకు శుభం చేకూరాలని ఆకాంక్షిస్తూ, వ్యాపార సంస్థ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పండుగ వాతావరణంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# 18న టియుసిఐ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్,కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఈనెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టియుసిఐ రాష్ట్ర సదస్సును నిర్వహిస్తుందన్నారు.దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమన్నారు.ఇన్ని రోజులు వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాల అమలును వేగవంతం చేశారని ఆరోపించారు.అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఈ కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికులు అనేక హక్కులను కోల్పోతారన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేయటం కోసమే ఇలాంటి చర్యలకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 లో సుప్రీంకోర్టు తీర్పిస్తే,ఈనాటి వరకు అమలు చేయని మోడీ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు కంపెనీల అనుకూల విధానాలను విడనాడాలని హెచ్చరించారు.వెంటనే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 18న హైదరాబాదులో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్,సహాయ కార్యదర్శి బి.మల్లేష్,డి.కిషన్,జిల్లా కోశాధికారి పి.సాయరెడ్డి,జిల్లా నాయకులు బి.మురళి,రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రేకుల ప్రీమియం లీగ్ సీజన్-3 ఘనంగా ముగింపు

### గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అవసరం - బీస కరుణాకర్ రెడ్డి

### అమిగోస్ టీంకు ?20 వేల ప్రథమ బహుమతి



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన తొమ్మిది రేకుల ప్రీమియం లీగ్ -- సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు బీస కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ కందివనం కృష్ణ గౌడ్ హాజరై క్రీడాకారులను అభినందించారు.టోర్నమెంట్‌కు సంబంధించిన బహుమతులను స్పాన్సర్ చేయడం జరిగింది.ఇట్టి పోటీల్లో అమిగోస్ టీం ప్రథమ బహుమతిగా ?20,000 నగదు బహుమతిని సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా అందుకుంది. ఇలైట్ ఈగల్ టీం రెండో బహుమతిగా ?15,000ను ఉప సర్పంచ్ వుద్యవత్ రవి నాయక్ అందజేశారు. గ్రౌండ్ నిర్వహణకు ?10,000ను ఎనుక శ్రీకాంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో పోగుల నరేష్, పోగుల భీమయ్య, పోగుల నర్సింలు, నిర్వాహకులు కానుగుల గణేష్, బీస సంజీవ రెడ్డి, బీసు ప్రశాంత్ రెడ్డి, పోగుల శివకుమార్, శివ సురేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కారం చేసిన మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ




యాడికి జనవరి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: తాడపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి గ్రామంలో నీటి సమస్య ఎక్కడ ఉన్నా, వెంటనే పరిష్కరించమని మండల కన్వీనర్ దాడియాల ఆదినారాయణకు ఆదేశించడం జరిగింది. యాడికి గ్రామంలో రెండో వార్డ్ నంది బొమ్మ ఎదురుగా, అలాగే సోమప్ప అన్నఇంటి ఎదురుగా నీటి సమస్య ఉందని యాడికి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ కి కంప్లైంట్ ఇవ్వగా, ఆ సమస్యను వెంటనే వాటర్ మ్యాన్ దానమయ్యకు చెప్పి చేయించడం జరిగింది. ఇంకా ఎక్కడైనా




సమస్యలు ఉంటే చెప్పమని వాటర్ మాన్ ని అడగడం జరిగింది. సమస్య పరిష్కరించినందుకు ఆ వార్డు ప్రజలు సంతోషించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ , వార్డు సభ్యులు పాము శెట్టి గోపి, మల్లీ, అశోకు, తెల్లాకుల కేశవ, గుండా నారాయణస్వామి, పూల తోట శీన, పూల తోట చంద్ర, మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ , ఐ టి డి పి ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, హాజీపీరా, సెల్ పాయింట్ చాంద్ బాషా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్..

### దేశం చుట్టిన దొంగ - పలు రాష్ట్రాలలో కేసులు..
### షాద్ నగర్ లో కూడా భారీ చోరీ..
### తెరదించిన షాద్ నగర్ పోలీసులు..
### నిందితుడు మహారాష్ట్ర పండరిపూర్ వాసి
### తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ లో చోరీలు..
### వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్
### ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో భారీ దొంగతనానికి చెక్




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 16: ఒక ఊరు కాదు.. ఒక రాష్ట్రం కాదు.. మొత్తం దేశాన్నే చుట్టాడు.. పలు రాష్ట్రాలలో తాళం వేసి ఉన్న ఇళ్ళనే టార్గెట్ చేశాడు.. సుమారు 300 ఇళ్లలో దొంగతనాలు చేసి రికార్డు సృష్టించాడు.. అదే తరహాలో షాద్ నగర్ ను కూడా టార్గెట్ చేసి ఇక్కడి పోలీసుల వలలో చిక్కాడు.. మహారాష్ట్ర లోని పండరీపూర్ కు చెందిన ఓ దొంగ కథకు షాద్ నగర్ పోలీసులు మొత్తానికి తెరదించారు. దొంగ ప్రవర్తన, నడిచే స్టైల్ చూసి మన పోలీసులు ఇట్టే పట్టేశారు. ఫ్యూచర్ సిటీ నూతన కమిషనరేట్ కార్యాలయ పరిధిలో భారీ దొంగతనానికి స్థానిక పోలీసులు చెక్ పెట్టడం విశేషం. షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

## దొరకని దొంగ..

మహారాష్ట్రలోని పండరీపురం ప్రాంతానికి చెందిన అశోక్ కులకర్ణి అలియాస్ సచిన్ తల్లిదండ్రులు లేని అనాథ. తన 12 ఏళ్ల వయసు నుంచి దొంగతనాలు చేస్తూ జీవితాన్ని గడుపుతున్నాడు. ఆ సమయంలో పోలీసులకు చిక్కి పోస్టల్ స్కూల్లో విద్యను అభ్యసించాడు. తరువాత కాలంలో బెల్గావ్ సెంట్రల్ జైల్లో ఏడు సంవత్సరాల జైలు శిక్షణ అనుభవించాడు. తాళాలు వేసి ఉన్న ఇండ్లే ఇతని టార్గెట్. అలా తెలంగాణతో పాటు కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కలిపి 300 కు పైగా దొంగతనాలు చేశాడు. పలుచోట్ల ఇతనిపై కేసులు నమోదయ్యాయి. ఇక్కడ మాత్రమే కాదు శంషాబాద్, మహబూబ్ నగర్లలో కూడా ఇతనిపైన కేసులు ఉన్నాయి. ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి మారుతూ దొంగతనాలు చేస్తున్న ఇతను పోలీసులకు మింగుడు పడేని సరుకుగా మారాడు. అందుకే ఎన్ని దొంగతనాలు చేసినా ఎక్కడ కూడా ఇతను పట్టు పడలేదు.. ఇక వర్తమానం లోకి వస్తే..

## దొరికిపోయాడు ఇలా..

గత ఏడాది డిసెంబర్ 20వ తేదీన పట్టణంలో నివాసముండే ఉన్నాడా అశోక్ గౌడ్ ఇంటికి తాళం వేసి తమ అత్తగారి ఇంటికి వెళి 23వ తేదీ రోజున ఇంటికి తిరిగివచ్చాడు. వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది. బీరువాలో ఐదు లక్షల నగదు, బంగారం, వెండి మాయం అయ్యాయి. దీనిపై అతను పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విచారణ మొదలైంది. డిఐ




వెంకటేశ్వర్లు, శివారెడ్డి సీసీ ఫుటేజ్ ల ఆధారంగా ఇతను జాతీయస్థాయి దొంగని గుర్తించారు. విచారణ మొదలుపెట్టారు. చివరికి ఇతని స్వస్థలం మహారాష్ట్రలోని పండరిపూర్ అని గుర్తించారు. ఇతను ఢిల్లీలో ఉన్నట్లుగా తెలుసుకొని చాకచక్యంగా ఇతని పట్టుకున్నారు. ఇతని వద్ద బంగారు గొలుసు, రెండు చెవి కమ్మలు, మూడు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. ఇతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ విజయ్ కుమార్ తెలిపారు. జాతీయస్థాయిలో విచారణ జరిపి ఇతడిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను సీఐ విజయ్ కుమార్ అభినందించారు..

# ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
### అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ, పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి




పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి 22వ వార్డు టిఎన్జీఓస్ కాలనీలో 80 లక్షల 17 వేల రూపాయలతో, 23వ వార్డు రాఘవేంద్ర నగర్ లో 28 లక్షల 20 వేల రూపాయలతో, ఇందిరమ్మ కాలనీ లో 22 లక్షల 60 వేల రూపాయలతో, 1వ వార్డులో 23 లక్షల 90 వేల రూపాయలతో, 7వ వార్డు గుర్రాలపాడులో 63 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, 23 వార్డు ఇందిరమ్మ కాలనీలో 52 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాత పెద్ద తండా గ్రామ పంచాయతీ నేడు ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటయిందని, ప్రజా ప్రభుత్వం దాదాపు 15 కోట్ల 77 లక్షల రూపాయలు ఖర్చు చేసి పలు మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ చాలా వెనుకబడి ఉందని, ఇక్కడ మరిన్ని అభివృద్ధి పనులు అవసరమని, ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ మునిసిపాలిటిగా తీర్చిదిద్దుతానని అన్నారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెర వేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీ యాలకతీతంగా అందిస్తామని అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు వ్యాఖ్యలు చెంపపెట్టు

### డాక్టర్ మెతుకు ఆనంద్




నేటి శుభోదయ వికారాబాద్ 16 జనవరి : పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇకపై కూడా చర్యలు తీసుకోకపోతే తామే నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేస్తూ, "ఇప్పటికే మీకు చాలాసమయం ఇచ్చాం, ఇదే చివరి అవకాశం" అని కఠినంగా హెచ్చరించింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి గట్టి చెంపపెట్టు. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ స్పీకర్ గారు తెలంగాణ ప్రజల సమయాన్నీ, దేశ అత్యున్నత న్యాయస్థాన విలువైన సమయాన్నీ వృథా చేయడం ఎంతవరకు సమంజసం? సుప్రీం కోర్టు స్వయంగా ఆదేశించినా కూడా ఇంత నిర్లక్ష్యం ఎందుకు అనే ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని, ఎలాంటి ఆధారాలు లేవని చెప్పడం ద్వారా రాజ్యాంగాన్ని పరిహాసం చేయడమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర దెబ్బ కొట్టారు. కళ్లముందే స్పష్టమైన సాక్ష్యాలు కనిపిస్తున్నా వాటిని పట్టించుకోకుండా ఆధారాలు లేవనడం పవిత్రమైన శాసనసభను కూడా అవమానించడమే. ఈ మొత్తం పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైనా, దేశ అత్యున్నత న్యాయస్థానాలపైనా గౌరవం లేదని మరోసారి రుజువు చేస్తున్నాయి.

# నేటి శుభోదయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన యాగంటి మల్లికార్జునరావు మాజీ యాడ్ చైర్మన్ మాచర్ల




పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని టిడిపి నేత సీనియర్ నాయకులు నేటి శుభోదయ క్యాలెండర్ను శుక్రవారం వారి ఆఫీసులో క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు రోజుల్లో నేటి శుభోదయ దినపత్రిక అన్ని రంగాలలో ముందు ఉండాలని నేటి శుభోదయ దినపత్రిక చైర్మన్ కు మరియు నేటి శుభోదయ పత్రికలో పనిచేస్తున్న రిపోర్టర్స్ కు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు



# పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ కి సంక్రాంతి శుభాకాంక్షల వెల్లువ..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్ బృందం తదితరులు పాల్గొన్నారు. అలాగే అభిమానులు తండోప తండాలు గా వెల్లువల ఎమ్మెల్యే గాంధీ ఇంటి వద్ద కు చేరి వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సంక్రాతి అంటే తెలుగు ప్రజల పెద్ద పండుగ అని వరుసగా నాలుగు రోజుల పాటు ఈ పండుగని జరుపుతారు అని. సంక్రాంతి రోజులలో పిండివంటలని తయారు చేయడం ఆనవాయితీ అని సంక్రాంతి రాక ముందే అనేక రకాల పిండి వంటలని తయారు చేస్తారు అని అలానే కొత్త బట్టలు ధరించి ఈ పండుగను ఘనంగా చేస్తారు అని పండుగ అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు.అలానే చాలా మంది పితృదేవతలకు తర్పణాలు వదులుతారు అని అలానే సంక్రాంతి అంటే గంగిరెద్దుల విన్యాసాలు, చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు ఆ ఎద్దులు నాట్యం చేస్తాయి అని ఇది కూడా కేవలం సంక్రాంతి నాడే చూడగలిగే దృశ్యం. ఇక మరో ప్రత్యేకం ఏమిటంటే హరిదాసులు. గొబ్బిళ్ళతో ఇంటి ముందరి వాకిలి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ కృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం అని ఆధ్యాత్మిక గీతాలని పాడుతూ గజ్జెలతో నాట్యం చేస్తున్నప్పుడు చూస్తే ఎంతో రమణీయంగా ఉంటుంది అని పెద్దలు కూడా పిల్లల తో కలిసి గాలిపటాలని ఎగురవేస్తారు అని ఇవన్నీ చూస్తే చూడ ముచ్చటగా ఉంటుంది అని గాంధీ తెలియజేసారు.

## 'నేటి శుభోదయ' 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన

### కారంపూడి మండల ఎంపీపీ  బోల్నీడి కనకదుర్గ శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మి నారాయణ

### నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న 'నేటి శుభోదయ' ఎడిటర్ కు వారి బృందానికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..





నేటి శుభోదయ 16జనవరి పల్నాడు జిల్లా కారంపూడి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నూతన వరవడితో సంచలనం సృష్టిస్తున్న 'నేటి శుభోదయ' దినపత్రిక క్యాలెండర్ ను మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి కేంద్రంలో మాజీ టిడిపి సీనియర్ నాయకులు ఉన్నం లక్ష్మీనారాయణ, కారంపూడి మండల ఎంపీపీ  బొలినేడి కనకదుర్గ శ్రీనివాసరావు మంగళవారం ఆవిష్కరించారు. పల్నాడు జిల్లా కారంపూడి లోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర క్యాలెండర్ ఆవిష్కరించి, 'నేటి శుభోదయ' యాజమాన్యం, ఎడిటర్, రెండు తెలుగు రాష్ట్రాలలోని పాత్రికేయులకు, ప్రకటన కర్తలు, పాఠకులకు ఈ సందర్భంగా శుభ అభినందనలు తెలిపారు. ఈ దినపత్రిక అంచలంచెలుగా మరింత ఎదగాలని, పత్రిక ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలని  కోరారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు , కారంపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కారంపూడి టిడిపి సీనియర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## లేమమిడిలో 'అరైవ్  అలైవ్ ' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలోని లేమమిడి గ్రామంలో గ్రామస్థుల భాగస్వామ్యంతో 'అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సంకేతాల ప్రాముఖ్యత, పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ వినియోగం, మైనర్లు వాహనాలు నడపకూడదనే నిబంధనలు వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలనే అంశాలపై గ్రామ ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని నిర్వాహకులు కోరారు

## పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి 21,111విరాళం ఇచ్చిన ప్రేమ్ రాజ్ దంపతులు



రాజేంద్ర నగర్,జనవరి16(నేటి శుభోదయ):ఎర్ర బొడ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రేమ్ రాజ్ దంపతులు అమ్మవారి గుడికి విచ్చేసి ప్రత్యేక పూజ చేసి రూ 21,111 ఇరువై ఒక్క వేయిల నూట పదకొండు రూపాయలు విరాళంగా అందచేశారు.అందుకు వారి కుంటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు సూచించారు.

## ప్రపంచ మల్లయోధుడు కలియుగ భీముడు కోడి రామమూర్తి  84వ వర్ధంతి



యాడికి జనవరి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం స్థానిక పెద్ద గరిడి నుండి పురవీధుల గుండా ర్యాలీని పెద్ద గరిడి వస్తాదులు, యోగా గురువు గరిడి శివన్న నిర్వహించారు. ప్రపంచ మల్లయోధుడు, కలియుగ భీముడు కోడి రామమూర్తి  84వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.యోగా కార్యక్రమానికి వచ్చేవారు మరియు యాడికి గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు,పెద్దగరిడి వస్తాదులు,గరిడి శివన్న మరియు యోగ బృందం పాల్గొనడం జరిగింది..



## భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద

### 'విజ్ఞాన్ణ లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందులోని 13 వ నెంబర్ బస్తీ లో గల ' విజ్ఞాన్ ' విద్యాసంస్థ లో  నిర్వహించిన ప్రత్యేక సమావేశం లో సూర్యనారాయణ ప్రధాన వక్త గా మాట్లాడుతూ  స్వామి వివేకానంద ఆదర్శాలు, బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.  ఆయన జయంతి సందర్భంగా 1984 లో భారత ప్రభుత్వం జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. స్వామి వివేకానంద యువత ను  'దేశ భవిష్యత్తు ' గా అభివర్ణించారని, దేశాభివృద్ధి లో యువత పాత్ర ను గుర్తుచేస్తూ వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దటానికి జాతీయ యువజన దినోత్సవం దోహద పడుతుందని  తెలుపుతూ ఆయన జీవనశైలి, సిద్ధాంతాలు నేటి తరం అనుసరించాలని కోరారు.  విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి స్వామి వివేకానంద జీవితంలోని ముఖ్య ఘట్టాలు వివరిస్తూ  ' చికాగో ' లో జరిగిన ప్రపంచ సర్వ మత సమ్మేళనం లో వారి ఉపన్యాసం భారత దేశ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని అమెరికా వేదిక గా ప్రపంచానికి చాటిచెప్పిందని పేర్కొన్నారు. అప్పటి వరకు ' మై డియర్ లేడీస్ అండ్ జెంటిల్మెన్ ' అనే ప్రారంభవాక్యాలు మాత్రమే విన్న శ్రోతలు మొదటిసారి ' బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా ' అని వినగానే చప్పట్లతో మారుమోగిపోయిన సభాప్రాంగణం సన్నివేశాన్ని వర్ణిస్తూ ఈ ఒక్క ఉపన్యాసం భారతదేశాన్ని ఆధ్యాత్మిక విశ్వగురువు గా మార్చిందని తెలియజేసారు. మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యం తో నరేంద్రుడు స్థాపించిన రామకృష్ణ మిషన్ దేశ విదేశాల్లో పరిఢవిల్లటం దేశానికే గర్వకారణం అని వెల్లడించారు. 'విజ్ఞాన్ణ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య ప్రసంగిస్తూ విలువలతో కూడిన విద్యా బోధనకై నరేంద్రుడి హితోక్తులు  మార్గదర్శకాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.  ' లేవండి , మేల్కొనండి .. గమ్యం చేరేవరకు విశ్రమించకండి  ' అనే వివేకానందుని బహుళ ప్రాచుర్య సూక్తి ని  విద్యార్థులు తమ జీవితాలకు అన్వయించుకోవాలని ఆయన హితవు పలికారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా సీఐటీయూ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

### సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్.ఏ.చిన్న రహి మాన్

నేటి శుభోదయ / డోన్ నియోజకవర్గ ప్రతినిధి :: సకల సంపదల సిరుల పండుగగా ప్రసిద్ధిగాంచిన సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయాలకు సాంస్కృతికి చిహ్నంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా జలదుర్గం గ్రామంలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సిఐటియు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం చాలా సంతోషదగ్గమని సీఐటీయూ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహి మాన్,మండల సహాయ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్. హుస్సేన్, వడ్డే శ్రీనివాసులు,మధు,ప్రతాప్ తెలిపారు.జలదుర్గం గ్రామంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో మహిళలు చాలా సంతోషంతో,ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో శోభ యామానం చేశారు. ఉత్సాహంగా పెద్ద ఎత్తున మహిళలు పోటీలో పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు గెలుపు పొందిన వారికి గ్రామ సర్పంచ్ దస్తగిరి ప్రోత్సాహంతో మొదటి బహుమతి సిఐటియు మండల కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్ సహాయ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు చేతుల మీదుగా మానస కి అందజేసినారు.రెండవ బహుమతి సీఐటీయూ యూనియన్ వారి ప్రోత్సాహంతో ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం, సిపిఎం పార్టీ డోన్ మండల కార్యదర్శి రామాంజనేయులు, చేతుల మీద కావ్య కి అందజేయడం జరిగింది. సిలివేరి లక్ష్మన్న లారీ మెకానిక్ డోన్  ప్రోత్సాహంతో మూడవ బహుమతి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్కి శ్రీకాంత్, వడ్డే శ్రీనివాసులు చేతుల మీదుగా పి. శ్రావణి కి అందజేయడం జరిగింది.



సిఐటియు జలదుర్గం గ్రామ నాయకుల ప్రోత్సాహంతో నాలుగో బహుమతి సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగమద్దయ్య, టీచర్ మస్తాన్ వలి చేతుల మీదుగా కే. సాయి దుర్గ కి అందజేయడం జరిగింది. పోటీలలో గెలుపొందిన మహిళలతోపాటు ఈ పోటీలలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు షేక్. హుస్సేన్,ఆర్. ప్రతాప్, నారాయణస్వామి గ్రామ పెద్దలు జయన్న, క్రిష్ణ, నారాయణ చేతుల మీదుగా  అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు  మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల పండగ సందర్భంగా గ్రామంలో మహిళలను కుల మతాల కచ్చితంగా కలిసిమెలిసి ఆనందపరిచే విధంగా సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా  ఆనందోత్సవంగా ఉందని ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ఏ నబి రసూల్, పద్మశాలి. శివశంకర్, మహేంద్ర, గుండాల భాష, ఈశ్వరయ్య లతో పాటు ముగ్గుల పోటీలను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఉప్పలపాడు లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### నిర్వహించిన ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు.



యాడికి జనవరి 16 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కోన ఉప్పలపాడు గ్రామం ఎస్సీ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలో 15 మంది మహిళలు పాల్గొనగా మొదటి ముగ్గురికి చీరలు బహుమతిగా ఇవ్వబడినవి. మొదటి విజేత పి మౌనిక. రెండో విజేత  ఎన్ లక్ష్మీ ప్రభావతి. మూడవ విజేత ఎన్ పార్వతి. మొదటి బహుమతి ఇచ్చిన వారు ఎన్ గాంధీ. రెండవ బహుమతి టైలర్ పుల్లయ్య. మూడవ బహుమతి పి బాలు బహుకరించారు. బహుమతులు సర్పంచు రామలక్ష్మమ్మ , చేతుల మీదుగా విజేతలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యమ్ ఆర్ పి యస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ,నల్లభోతుల గాంధీ ,టైలర్.పుల్లయ్య, మార్కె రామాంజనేయులు, నరసింహారెడ్డి, కరుణాకర్,సాగర్,డి కర్ణాకర్ , కంబగిరి స్వామి, రాము,రాంపుల్లన్న, పెద్ద ఎత్తున కాలనీవాసులు, కాలనీ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ముగ్గుల పోటీలు



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన అంబేద్కర్ కాలనీ, అరి కాయల పాడు గ్రామాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటి ల ను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న విజేతలకు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, కట్ట వైదేహి బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా ఆరికాయల పాడు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్  గుడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వితంతు మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ మందడపు సాయి బాబా, నున్న నాగేశ్వరరావు, వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, బానోతు సురేష్ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజీ ,వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ బేరింగ్ టెలిగ్రాఫ్ అథారిటీ కార్డు ఎంతో విలువైనది

### అప్పటి రోజులు మరువలేనివి




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: మూడున్నర దశాబ్దాలక్రితం వివిధ పట్టణాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వార్తలను ప్రెస్ టెలిగ్రామ్స్ రూపంలో పత్రికాకార్యాలయాలకు పంపడానికి పత్రికా సంస్థలు ప్రెస్ బేరింగ్ టెలిగ్రాఫ్ అథారిటీ కార్డులనిచ్చేవని, అప్పట్లో అవి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఇండియన్ పోస్ట్స్ అండ్ టెలిగ్రాఫ్స్ డిపార్ట్మెంట్ చే జారీచేయబడిన ఇన్లాండ్ ప్రెస్ టెలిగ్రామ్స్ క్రెడిట్ కార్డు ద్వారా జర్నలిస్ట్ లు వివిధ ప్రాంతాలనుంచి ప్రెస్ టెలిగ్రామ్స్ ను పత్రికాప్రచురణ కేంద్రాలకు పంపేవారు. జిల్లా కేంద్రాలు మరియు ముఖ్యమైన పట్టణాలలో పనిచేసే కరెస్పాండెంట్స్ కు జిల్లాలోని ఏ టెలిగ్రాఫ్ ఆఫీస్ నుంచైనా ప్రెస్ టెలిగ్రామ్ పంపటానికి అవకాశం ఉండేదని ఆయన స్పష్టంచేశారు. ప్రముఖ జాతీయ దినపత్రికా సంస్థలు ప్రచురణా కేంద్రాలలో,




ఎడిషన్ సెంటర్స్ లో పనిచేసే ప్రతిభావంతులైన జర్నలిస్టులకు ఈ కార్డులు ఇచ్చేవారని, వీటినుపయోగించి భారతదేశంలో ఏ ప్రభుత్వ టెలిగ్రాఫ్ ఆఫీస్ నుంచైనా తమ ఎడిషన్  సెంటర్స్ ప్రెస్ టెలిగ్రామ్స్ పంపటానికి అవకాశం ఉండేదని ఆయన వివరించారు. 1988 జనవరి 1 వ తేదీ న, 38 సం. క్రితం  ఇండియన్ ఎక్స్ప్రెస్ విజయవాడ ఎడిషన్ సెంటర్ లో ఎడిటోరియల్ విభాగం లో సబ్ ఎడిటర్ గా పనిచేస్తున్నపుడు తనకు ఈ కార్డునిచ్చారని, దీన్ని కలిగిఉండటం ఎంతో గౌరవంగా భావించేవారని, తన పాత్రికేయ జీవితం లో ఇది ఒక మధుర జ్ఞాపకమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అప్పట్లో ఇండియన్  ఎక్స్ప్రెస్ ( విజయవాడ ఎడిషన్ ) కు శ్రీ వి ఎస్. శర్మ న్యూస్ ఎడిటర్ గా ఉండేవారు. ఈ ప్రెస్ టెలిగ్రామ్స్ పై బి. జి. క్యూ. అని రాస్తే ఆర్డినరీ టెలిగ్రామ్ గా, బి. జి. ఎక్స్. క్యూ. అని రాస్తే ఎక్స్ప్రెస్ టెలిగ్రామ్ గా, బి. జి. ఎఫ్. ఎక్స్. క్యూ. గా రాస్తే ఫ్లాష్ టెలిగ్రామ్ గా పరిగణించేవారని సూర్యనారాయణ తెలియజేసారు. ఫ్లాష్ టెలిగ్రామ్స్ అత్యవసరపరిస్థితుల్లో ఇచ్చేవారని, ఈ సందర్భంలో మిగతా అన్నీ టెలిగ్రాములు ఆపి టెలిగ్రాఫ్ సిబ్బంది వీటిని పత్రికా కార్యాలయాలకు పంపించేవారని పేర్కొంటూ జర్నలిస్టులకు టెలిగ్రాఫ్ శాఖ సహకారం మరువలేనిదని ఆయన తెలిపారు.

## కొత్త అల్లుడికి 70 రకాల వంటకాలు

### గోదారోళ్ల మర్యాదలు అంతే మరి



ఏలూరు, నేటి శుభోదయ ::: గోదావరి జిల్లాలో సంక్రాంతి వచ్చిందంటే కొత్త అల్లుడికి పండగే పండగ. అత్తారింట్లో వారికి జరిగే రాచ మర్యాదలు మామూలుగా ఉండవు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడులో కొత్త అల్లుడికి 70 రకాల వంటకాలతో శుక్రవారం కనుమ రోజు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆ గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రంకిరెడ్డి సుబ్రహ్మణ్యం కుమార్తె లీలావతిని అదే మండలం దామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నర్సరీ రైతు తోరాటి శివ సూర్యకు ఇచ్చి గతేడాది ఫిబ్రవరి 6న వివాహం జరిపించారు.  ఇప్పుడు ఆయన కొత్త అల్లుడు కావడంతో మేక,కోడి, చేప, రొయ్య, పీత  వంటి మాంసాహారాల తోపాటు పలు రకాల సంక్రాంతి వంటకాలతో అదిరిపోయే విందు ఇచ్చారు. గోదావరి జిల్లాల్లో మర్యాదలు ఇలా ఉంటాయని చాటి చెప్పారు. ఇవన్నీ అతనొక్కడే తినేస్తాడా అనే చర్చలు పెట్టకండి.గోదావరి మర్యాదలు అంటే అలాగే ఉంటాయి మరండి.

## 19న యాదవ సర్పంచులకు, ఉపసర్పంచులకు సన్మానోత్సవం

### పార్టీలకతీతంగా పాల్గొని యాదవుల ఐక్యతను చాటండి

### కురాకుల నాగభూషణం యాదవ్ మాజీ డిసిసిబి చైర్మన్ పిలుపు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన సర్పంచులు, ఉప సర్పంచులకు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మం లోని గోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిలో పార్టీలకతీతంగా యాదవ సర్పంచులు, ఉప సర్పంచ్లు  పాల్గొని యాదవుల ఐక్యతను చాటాలని మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నాగభూషణం అధ్యక్షతన జరిగిన యాదవ సంఘం ముఖ్యుల సమావేశంలో ఈ నిర్ణయం చేసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ట్రస్ట్ హాస్టల్ మేనేజర్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, చిత్తారు శ్రీనివాసరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది మేకల సుగుణ రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర లో అఖండ విజయం సాధించిన కార్పొరేషన్ ఎన్నికలతో  ఇందూరు లో పునరావృతం ఖాయం

### ఓటు బ్యాంకు కోసం హిందూ దేవతలను అడ్డుపెట్టుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ఆ తర్వాత మన దేవతలపై అవహేళన చేస్తున్న ఆ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది

### మహారాష్ట్ర ఫలితాలతో నగరంలో కార్యకర్తలు నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్  సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి16 నేటి శుభోదయ: గురువారం మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి పార్టీతో కలిసిన మహాయుతి పార్టీ 29 కార్పొరేషన్ స్థానాలకు గాను 26 కార్పొరేషన్ స్థానాలు సాధించి బిజెపి పార్టీ అఖండ విజయం సాధించిందని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని రాష్ట్రంలో కూడా త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం కానున్నాయని స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలపై ఒట్టేసి గద్దెనెక్కిన తర్వాత హిందూ దేవతలపై అవహేళనగా మాట్లాడడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే కొద్ది రోజుల్లోనే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముఖ్యంగా ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అన్నారు.మహారాష్ట్రలో కూడా మొదటగా హిందూ దేవతల పైన ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడిన శివసేన పార్టీ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని ప్రస్తుతం ఆ పార్టీకి మహారాష్ట్రలో అడ్రస్ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.



## రెంజల్ పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిసెప్షన్ సెంటర్,ఇన్ పేషంట్,ల్యాబ్,డిస్పెన్సరీ,ఫార్మసీ,ఇమ్యూనైజేషన్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు,సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో వైద్యులు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.పేషంట్ల వివరాలతో కూడిన రిజిస్టర్ పరిశీలించి,వారికి అందించిన ఔషధాలను గమనించారు.ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు,స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.శీతలీకరణలో ఉంచాల్సిన వ్యాక్సిన్లను రిఫ్రిజిరేటర్ లో భద్రపరిచారా లేదా అని తనిఖీ చేశారు.డిస్పెన్సరీలో నిలువ ఉన్న ఔషధాల గడువు తేదీ,వాటి నాణ్యతను పరిశీలించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో విధులు నిర్వహించాలని హితవు పలికారు.వైద్యులు,సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉంటూ,మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేపై సవారి

## వైరా నుంచి ఏపీలోని జంగారెడ్డిగూడెం వరకు అనుమతి



వైరా నేటి శుభోదయ: ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే ఇంకొన్ని చోట్ల పెండింగ్ ఉన్న చాలా ప్రాంతాల్లో మాత్రం రహదారి సిద్ధమైంది ఈ నేపథ్యయన హైదరాబాదు నుండి స్వగ్రామాలకు వెళు_న్న ఏపీ వాసులు పలువురు ఈ రహదారులు ఎంచుకున్నారు హైదరాబాదు నుంచి సూర్యాపేట మీదగా వాహనాలు ఖమ్మం మీదుగా మళ్లిస్తుండడంతో వైరా సమీప న సోమవారం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేపై చేరుకుంటున్నారు వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు అనుమతి ఇవ్వడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు సాగుతున్నారు

### 162.10 కి మీ నిడివితో నిర్మాణం

ఖమ్మం నుంచి ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి వరకు యాక్సెస్ కంట్రోల్ గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు 162.10



కిలోమీటర్ల కాగా ఖమ్మం జిల్లాలో సుమారు105 కిలోమీటర్ల ఉంది అయితే ఖమ్మం సమీపాన మున్నేరుపై వంతెన ధంసలాపురం వద్ద రైల్వే లైన్ పై బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి మిగతా చోట్ల రహదారి డివైడర్ల నిర్మాణం పూర్తి కావడంతో ఇతర పనులు కూడా త్వరగా పూర్తి చేసి ఒకటి రెండు నెలల్లో అందుబాటుకు తీసుకురానున్నారు.

### రద్దీ కారణంగా మళ్లింపు

ఏపీలోని సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకునే అక్కడ ప్రజలు హైదరాబాదు నుంచి వేలాదిగా బయలుదేరారు ఈ మేరకు సూర్యాపేట మీదగా వెళ్లే రహదారిపై రద్దీ పెరగడంతో అక్కడ పోలీసులు ఏపీలోనిపలు ప్రాంతాల వారికి సంబంధించి మీదుగా వెళ్లాలని సూచిస్తున్నారు దీంతో సూర్యాపేట మీదగా ఖమ్మం చేరుకుంటున్న వాహనాదారులు బైపాస్ పైనుంచి వైరాకు చేరుకొని మండలంలోని సోమవారం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే కి చేరుతూ వెళుతున్నారు. గత మూడు రోజులుగా భారీ సంఖ్యలో వాహనదారులు గ్రీన్ ఫీల్డ్ హైవేలో వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు వెళుతున్నాయి హైవేపై అధికారికంగా ప్రారంభం కాకపోవడంతో టోల్గేట్ కూడా లేనందున ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. ఇది ఇలా ఉండగా గ్రీన్ ఫీల్డ్ హైవేపై చెన్నూరు సమీపంలో అవగాహన లేని వాహనదారులు ఎదురుగా రావడంతో ఈరోజు ఉదయం ఏడు గంటల ప్రాంతంలో ట్యాంకర్ ను ఢీకొట్టడంతో వెనకనుంచి వచ్చిన ఐదు కారులు ధ్వంసం అయ్యాయి కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు య్యాయి. గ్రీన్ ఫీల్డ్ హైవే పై సిగ్నల్ లేకపోవడం వల్ల కూడా వాహనదారులు ఇబ్బందులకు గురి అయ్యారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ (సుధాకర్)



జనవరి 16 తలకొండపల్లి నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ (సుధాకర్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న చేతుల మీదుగా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు అభివృద్ధికి పాటుపడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి చేసే కార్యక్రమాలు నిరంతరం ప్రజాసేవకై తోడ్పడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడి ఒక మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ప్రజలకు సేవలు అందించాలి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ జ్యోతియ్య, చంద్రధన గ్రామ సర్పంచ్ సోల్లు రంగమ్మ (సుధాకర్), తలకొండ పల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్,ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మొక్తల జంగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రాములు,నిదురం యాదయ్య,నిదురం చెన్నయ్య,శ్యాంసుందర్ రెడ్డి,ఆవుల గణేష్,ఉపసర్పంచ్ కోటేశ్వర్,సోల్లు మల్లేష్,మల్లయ్య,మీసాల మధు,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,మల్లయ్య,మీసాల వంశీ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై సిసిఎస్ టీం దాడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 16 నేటి శుభోదయ: శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏ.సీ.పీ ఇంచార్జ్ మస్తాన్ ఆలి సూచనల మేరకు ఎస్సై గోవింద్,సిబ్బంది కలిసి నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగస్థాన్ పేస్ 1లో గల సాయి రుద్వి అపార్ట్మెంట్ లో పేకాట స్థావరం పై రైడ్ చేసి 7 గురు పేకాట రాయుళ్ళను,7 సెల్ ఫోన్స్,నగదు 22,060/-స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కి అప్పగించారు.

## విద్యారంగంలో గేమ్ చేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

### విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం

### ఎస్ టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర క్యాంప్ ఆఫీసు నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఎస్ టిఎఫ్ 2026 సంవత్సర తెలంగాణ రాష్ట్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు గేమ్ చెంజర్ గా ఆవిర్భవిస్తాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయి ఉద్యను పేదలకు అందిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, మ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాణ, ఎస్ టిఎఫ్ జిల్లా బాధ్యులు గండు యాదగిరి, షేక్ మన్సూర్ గ లు, రాష్ట్రంలోని ఇతర ఇతర జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## అమ్మా,నాన్న జ్ఞాపకార్థం గోశాల ప్రారంభం

### గో కళ్యాణం, గోపూజ నిర్వహించిన శ్రీనివాస ఆచార్యులు

### గో కల్యాణం కు హాజరైన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ నరేష్ బాబు



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని అశోక్ నగర్ లో కంటయపాలెం శ్రీనివాస్ ఆచార్యులు వారి ధర్మపత్ని లత కుటుంబ సమేతంగా విశాల్, శ్రీవాణి కుటుంబంతో కలిసి వారి నాన్న జ్ఞాపకార్థం 300 సంవత్సరాల చరిత్ర గల దాచారం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పనిచేసిన అర్చకులు రాధాకృష్ణ ఆచార్యులు, వారి తల్లి కమలమ్మ, జ్ఞాపకార్థం రాధా కమల్ గోశాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ నరేష్ బాబు మాజీ కౌన్సిలర్ బాలేష్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ కౌన్సిలర్ బాలమణి, రాచకొండ శ్రీనివాస్, మరాఠీ కృష్ణమూర్తి , బాలమణి దంపతులు, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నాయిని సందీప్, భజరంగ్ దళ నాయకులు కాశం సందీప్ , పులగం శ్రీనివాస్, బాబు గౌడ్, సుదర్శన్, దేవేందర్ రెడ్డి, నీలారెడ్డి దంపతులు, లత రమ కళ్యాణి, సిరి, శ్రీ వాణి, పద్మ ,మమత, శ్రీలతమరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. గో కళ్యాణం నిర్వహించి కనుమ పండుగ సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించారు. అందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు.

# అణుకు గిరిజన గ్రామంలో హెూంమంత్రి అనిత పర్యటన

- సంక్రాంతి వేడుకల్లో గిరిజనులతో కుటుంబ సమేతంగా పాల్గొన్న మంత్రి
- మంత్రికి ఘన స్వాగతం పలికిన గిరిపుత్రులు
- మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం
- పిల్లలు చక్కగా చదువుకుని, మంచి ఉద్యోగాలు సాధించాలి
- అణుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : మంత్రి అనిత
- అనితమ్మ మా గుండె, అనితమ్మ మా గ్రామానికి రావడం మాకు పెద్ద పండుగ
- మంత్రి పై అణుకు వాసులు ప్రేమాభిమానాలు
- రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అణుకు వాసులు





కోటవురట్ల, నేటి శుభోదయ ::: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు మారుమూల గిరిజన గ్రామమైన అణుకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. అణుకులోని పరిదేశమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి అనిత, అనంతరం సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్నారు. గిరిజనులతో ఎంతో ఆత్మీయంగా మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు."అనితమ్మ మా గుండె", "అనితమ్మ మా గ్రామానికి రావడం మాకు పెద్ద పండుగ" అంటూ అణుకు వాసులు మంత్రిపై తమ ప్రేమాభిమానాలను చూపించారు. గతంలో రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ప్రాణాలు కోల్పోయామని పేర్కొంటూ, రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు మంజూరు చేయించి నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన మంత్రి అనిత, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్నారులతో



ముచ్చటించి, వారికి పుస్తకాలు పంపిణీ చేయగా, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. మంత్రి స్వయంగా భోజనాలు వడ్డించి, గిరిజనులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కుమారుడు నిఖిల్, కుమార్తె రేష్మిత శ్రీ కూడా పాల్గొన్నారు. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను మంత్రి కుమారుడు నిఖిల్ అందజేశారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి బహుకరించారు. అణుకు చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాన్ని మంత్రి అభినందించగా,



యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ మీతో కలిసి ప్రశాంతంగా పండుగ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చానని, మీ అందరితో కలిసి పండుగ జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. అణుకు గ్రామానికి ఏం కావాలో అన్నీ చేస్తానని చెప్పారు. రోడ్డు మంజూరు ఆర్డర్ కాపీతోనే వచ్చానన్నారు. మీ పిల్లలు చక్కగా చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. 2014 నుంచి 2019 వరకు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అణుకు గ్రామంలో రేషన్ డిపో, త్వరలో సెల్ టవర్ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఇంటర్, డిగ్రీ వరకు చదువుకున్న 20 మంది పిల్లలు ఉన్నారని, అందులో ఇద్దరు బాలికలు డిగ్రీ చదవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా అణుకులో ప్రతి ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.

## నంగునూరి సత్యనారాయణ కు ఆహ్వాన పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 16 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ కు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సమీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు గుంటుకు శ్రీనివాస్, శ్రావణ్, ఇక్బాల్,తదితరులు పాల్గొన్నారు

## మొయినాబాద్ మున్సిపాలిటీ 15 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్

చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 16: మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి ,మూర్తుజాగూడ, సురంగల్, చిల్కూర్, పెద్దమంగళారం, అపోజిగూడ, వార్డుల అభివృద్ధి కోసం 15 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు కేటాయించింది, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది, కాంగ్రెస్ పార్టీతో పేద ప్రజలకు న్యాయం, సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణం ద్వారా కాలనీలో గ్రామాల్లో రోడ్లపై నీరు నిలవడం బురద వంటి సమస్యలు తొలగిపోతాయని, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపాలిటీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సమస్యలు లేని మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, పల్లగోల్ల మల్లేష్ యాదవ్, రామకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి,పల్లగోల్ల అశోక్ యాదవ్, గున్నాల సుధాకర్ రెడ్డి, చిలుకూరు రాజు, బేగరీ రాజు, గడ్డం వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, నేరెట్ల రాజుగౌడ్, సురంగల్ యాది గిరి చారి, యెన్కెపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చందన చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం వెంకటేష్ గౌడ్, ఎల్లని సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాలటి రాజేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావాలి రమేష్ ముదిరాజ్, న్యాలటి చిట్టిబాబు, యోంగని న్యాయవాది మల్లేష్,శివ రెడ్డి, అశోక్ రెడ్డి, అనంతరెడ్డి, ఈదుల కంటి వెంకటేష్ ముదిరాజ్, నాగేందర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,అల్లం హరీష్ గౌడ్, సురేష్ గౌడ్,రవి శ్యామ్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు,

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620